ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఏలూరు
జిల్లా వార్తలు
5
మంగళవారం 9 డిసెంబరు 2025

ఏలూరు ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 29.0
కనిష్ఠం : 15.0

జీతాలేవీ..!

- ఐదు శాఖల్లో నిలిచిన వైనం
- 1,500 మంది పైబడి ఉద్యోగులు ఇక్కట్లు

ఏలూరు,డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):జిల్లాలో మును పెన్నడు లేని విధంగా డిసెంబరు నెల జీతాలు జమ కాకపోవడంతో ఐదు శాఖల్లోని 1,500 మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతీ నెలా 2, 3 తేదీల్లోనే జీతాలు జమయ్యేవి. ఈసారి ఈ పరిస్థితి ఏమిటంటూ ఉద్యోగులు, అధికారులు ఆందోళన చెందుతున్నారు. రెవెన్యూ, జలవనరుల శాఖ, గ్రామీణ నీటిసరఫరా విభాగం, ఆర్‌అండ్‌బీ, ఐసీడీఎస్ శాఖల్లో జీతాలు జమ కాలేదు. ట్రెజరీ శాఖ అధికారుల ఆమోదించిన మేరకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే, ఆయా నిధులను ట్రెజరీ శాఖ ద్వారా ఉద్యోగుల ఖాతాల్లోకి జమ అవుతుంటాయి. 8వ తారీఖు దాటినా జీతాలు అందలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధుల కొరతతో జీతాలు నిలిచి ఉంటాయని భావిస్తున్నారు.

నేడు రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో స.హ.చట్టంపై అవగాహన

ఏలూరు,డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఏలూరు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో (ఓబి)లో సమాచార హక్కుచట్టం 2005పై మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించను న్నట్టు జిల్లా రిజిస్ట్రార్ కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంపై ప్రజలు ఎటువంటి సందేహాలు ఉన్న జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ఆర్‌టీఐ ద్వారా సందేహాల నివృత్తి చేసుకోవాలన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసరావు కోరారు.

డబ్బులిస్తారా?

సస్పెండ్ చేయమంటారా ?!

- ఫుడ్ కమిషన్ సభ్యుడి పేరిట అపరిచితుడి హల్‌చల్
- భోజన పథకంలో అవకతవకలంటూ బెదిరింపులు
- పలువురు ఎంఈవోలు, హెడ్మాస్టర్లకు ఫోన్లు
- రూ.30 వేలు చేజార్చుకున్న ఓ హెచ్‌ఎం..డీఈవోకు ఫిర్యాదు



డీఈవో వెంకటలక్ష్మమ్మకు ఫిర్యాదు చేస్తున్న ఎంఈవోలు, హెచ్‌ఎంలు

ఏలూరు అర్బన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): 'మీ స్కూలు, మండలంలో మధ్యాహ్న భోజన పథకంలో అవకతవకలు భారీగా జరుగుతున్నట్టు మా ఆఫీసుకు ఫిర్యాదులొచ్చాయి. కొందరు పేరెంట్స్ కంప్లైంట్స్ ఇచ్చారు. కొద్దిసేపట్లో మిమ్మల్ని సస్పెండ్ చేస్తున్నాం. దానిని ఆపాలంటే వెంటనే ఫోన్ పే నంబరుకు డబ్బులు (రూ.వేలల్లో) పంపించండి. లేకపోతే మీపై చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్‌కు సిఫారసు చేస్తా. మీ గురించి పత్రికల్లో చెడుగా రాయిస్తా' అంటూ రాష్ట్ర ఆహార కమిషన్ మెంబరు పేరిట ఓ అపరితుడు జిల్లాలోని పలువురు ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులకు శని, సోమవారాల్లో ఫోన్లు చేసి బెదిరింపులు, హెచ్చరికలు చేయడం కలకలం రేపింది.దీనిపై సోమవారం సాయంత్రం ఏపీ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా నాయకత్వం రంగంలోకి దిగింది. బెదిరింపులు, దుర్భాషలు, డబ్బుల కోసం డిమాండ్ చేసిన వ్యక్తి వివరాలను ఫోన్ నంబరుసహా డీఈవో వెంకటలక్ష్మమ్మకు ఫిర్యాదు చేసింది. తొలుత ఫిర్యాదును మంగళవారం భీమడోలు సీఐకు ఇవ్వాలని, అదే ఫిర్యాదును తాను ఎస్పీకి పంపిస్తానని డీఈవో వెంకటలక్ష్మమ్మ చెప్పడంతో హెచ్‌ఎంల సంఘం నాయకులు వెనుదిరిగారు.

భీమడోలు జడ్పీ హైస్కూలు హెచ్‌ఎం జి.ఎస్.పద్మజకు శనివారం ఓ అపరిచిత నంబరు నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. స్టేట్ ఫుడ్ కమిషన్ కార్యాలయం(విజయవాడ) నుంచి ఫోన్ చేస్తున్నానంటూ, తాను స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబరు నారాయణనంటూ మాట్లాడాడు. స్కూలులో మధ్యాహ్న భోజన పథకం బియ్యం, కోడిగుడ్లు, చిక్కీల విషయంలో ప్రభుత్వం పంపిణీ చేసిన పరిణామానికి తగిన విధంగా వినియోగంలో లెక్కలు సరిపోలడం లేదని, ఆ మేరకు అవకతవకలు జరుగుతున్నట్టుగా తమ కార్యాలయానికి ఫిర్యాదులు రావడంతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు విజయవాడలోని స్టేట్ ఫుడ్ కమిషన్ ఆఫీసుకు వచ్చి మీపై ఫిర్యాదు చేశారని గట్టి స్వరంతో బెదిరింపులకు దిగాడు. ఫిర్యాదుపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు వెంటనే డబ్బులు ఫోన్ పే ద్వారా పంపాలంటూ శనివారం బెదిరించడంతో హెచ్‌ఎం తొలుత రూ.5 వేలు, తదుపరి మరో రూ.25 వేలు ట్రాన్స్‌ఫర్ చేశారు. అంతకుముందు భీమడోలు ఎంఈవోకు ఇదే వ్యక్తి ఫోన్‌చేసి మీరు మండలంలో ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్నా సరిగా విధులు నిర్వర్తించడం లేదని, తమ వద్దకు వచ్చిన పేరెంట్స్‌తో కలెక్టర్‌కు, మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేయించి సస్పెండ్ చేయిస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. మండలంలోని పాఠశాలల హెచ్‌ఎంల ఫోన్ నంబర్ల జాబితాను పంపాలని ఆదేశించడంతో భీమడోలు ఎంఈవో-2 పంపించారు. ఈ ఫోన్ నంబర్ల ఆధారంగానే - మిగతా 8వ పేజీలో

ఎవరికీ డబ్బులివ్వవద్దు

ఫుడ్ కమిషన్ అధికారులు, సభ్యులమంటూ ఎవరైనా ఫోన్ చేసి బెదిరిస్తే ప్రధానోపాధ్యాయులు భయపడవద్దు. ఎవరికీ డబ్బులివ్వనసరం లేదు. ఇదే విషయమై ప్రకటన జారీ చేయాల్సిందిగా డీఈవో వెంకటలక్ష్మమ్మను కోరాం. కమిషన్ సభ్యుడ నంటూ ఎంఈవోలను, హెచ్‌ఎంలను బెదిరించిన వ్యక్తి ఫోన్ సంభాషణల రికార్డులు, నంబర్లు, ఫోన్ పే ద్వారా చెల్లించిన డబ్బు లకు సంబంధించిన ఆధారాలను డీఈవోకు అందజేశాం. పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేస్తాం.

వి.మురళీకృష్ణ, ఏపీ హెచ్‌ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడు

క్రమబద్ధకం..!

- జంగారెడ్డిగూడెంలో నిబంధనలు మీరి 435 భవనాలు నిర్మాణం
- ఒక్కరూ కదల్లేదు.. బీపీఎస్‌కు దరఖాస్తు చేయలేదు
- వచ్చే ఏడాది మార్చి 11 వరకు గడువు
- ఆపై నిబంధనల మేరకు భవనాలు కూల్చివేత



కొన్నేళ్ల క్రితం జంగారెడ్డిగూడెంలో నిబంధనల ఉల్లంఘించి పెద్ద షాపింగ్ మాల్ నిర్మించారు. ఆ సమయంలో ఇక్కడ పనిచేసిన ఓ మున్సిపల్ అధికారికి భారీగా నగదు చేతులు మారినట్లు సమాచారం. అంత నగదు చేతులు మారినప్పటికి కోర్టులో రూ.30 లక్షల ఫైన్ చెల్లించాలని కేసు నమోదు చేయడం విశేషం.

జంగారెడ్డిగూడెం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి):జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలను ఉల్లఘించి 435 భవనాలను నిర్మించారు. వీరిలో ఒకరు కూడా బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం(బీపీఎస్)కు దరఖాస్తు చేయకపోవడం గమనార్హం. 1985 జనవరి నుంచి 2020 ఆగస్టు 31వ తేదీ వరకు నిబంధనలను మీరి నిర్మించిన ఇళ్లు, బహుళ అంతస్తుల భవనాలను బీపీఎస్‌లో ప్రభుత్వానికి తగిన రుసుం చెల్లించి క్రమబద్ధీకరించుకోవచ్చని ఈ ఏడాది నవంబరు 20న ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దరఖాస్తులకు 120 రోజులు (2026 మార్చి 11 వరకు) గడువు విధించింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని మునిసిపాలిటీల్లోను బీపీఎస్‌కు దరఖాస్తులు వస్తున్నాయి. కాని, జంగారెడ్డిగూడెంలో మాత్రం భవన యజమానులు ఆసక్తి చూపడం లేదు.

పట్టించుకోని టౌన్ ప్లానింగ్

పట్టణంలో భవన నిర్మాణాలకు మున్సిపాలిటీ అనుమతి ఇచ్చినప్పటి నుంచి భవన నిర్మాణం పూర్తయ్యే వరకు టౌన్ ప్లానింగ్ అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలి. కాని, ఇక్కడ వారి పర్యవేక్షణ లేకపోవడంతో నిబంధనలను మీరి భవనాలను నిర్మించారు. దీని వెనుక చాలా కథలే నడిచాయి. ఇక్కడ పనిచేసిన మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు బీపీఎస్‌పై దృష్టి పెట్టకుండా వారి సొంత లాభం కోసమే పనిచేశారు. తెలిసో తెలియక నిబంధనలు మీరి భవనాలు నిర్మించిన - మిగతా 8వ పేజీలో

బీపీఎస్ వల్ల ప్రయోజనాలు

- అనధికార నిర్మాణాలు చట్టబద్ధమవుతాయి
- విద్యుత్, మంచినీటి కనెక్షన్, వ్యాపార లైసెన్సులు పొందడంలో సౌలభ్యం
- ఆస్తి విక్రయం, బ్యాంకు రుణాలకు పూర్తి చట్టబద్ధత కలుగుతుంది.
- ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లభ్యమవుతుంది.
- స్థానిక సంస్థల అభివృద్ధి నిధులు పెరగడంతో పట్టణ అభివృద్ధి సాధ్యం

దరఖాస్తు చేయకపోతే కలిగే నష్టాలు

- నిరంతర అపరాధముగా పరిగణిస్తారు.
- భారీగా జరిమానాలు వేయడం, భవనాన్ని సీజ్ చేయడం లేదా కూల్చివేత వంటి చట్టపరమైన చర్యలుంటాయి.
- బ్యాంకు రుణాలు, క్రయ విక్రయాలు సమస్యాత్మకంగా మారతాయి.
- ఆ భవన యజమానికి భవిష్యత్‌లో ఎటువంటి అనుమతులు ఇవ్వరు.
- బిల్డర్, డెవలపర్‌లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టడంతోపాటు కోర్టులో కేసులు వేస్తారు.

ప్రభుత్వ అనుమతులతో కూల్చివేస్తాం



నిబంధనలను పాటించకుండా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం బీపీఎస్. ఈ ఏడాది నవంబరు 20 నుంచి 120 రోజుల్లోగా దరఖాస్తుకు గడువు ఇచ్చారు. ఈ సదవకాశం భవిష్యత్‌లో రాకపోవచ్చు. జంగారెడ్డిగూడెంలో నిబంధనలను మీరి నిర్మించిన 435 కట్టడాలను గుర్తించి నోటీసులు జారీ చేశాం. వీటిలో 80 మంది భవన యజమానులపై కోర్టుల్లో కేసులు నమోదు చేశాం. మరో 27 కేసులను నమోదు చేయనున్నాం. కోర్టు కేసులు ఉన్న వారు బీపీఎస్‌లో దరఖాస్తు చేసుకుని వారి భవనాలకు చట్టబద్ధత కల్పించుకోవచ్చు. లైసెన్సు కలిగిన టెక్నికల్ పర్సన్ల(ఇంజనీర్) ద్వారా మాత్రమే దరఖాస్తు ప్రాసెస్ చేయించాలి. 2026 మార్చి 11వ తేదీలోపు దరఖాస్తు చేయని భవనాలను ప్రభుత్వ అనుమతులతో కూల్చివేస్తాం. - కేవీ రమణ, మున్సిపల్ కమిషనర్, జంగారెడ్డిగూడెం



ఏలూరు పోణంగి రోడ్డులోని వైఎస్‌ఆర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం

మహర్దశ

- మినీ నుంచి 195 అంగన్‌వాడీలు అప్‌గ్రేడేషన్
- కార్యకర్తలకు వేతనాలు పెంపుదల

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో 195 మిని అంగన్‌వాడీ కేంద్రాలకు అప్‌గ్రేడేషన్ చేశారు. వీటిన్నంటిని ఇక ప్రధాన కేంద్రాల హోదాలోకి చేర్చారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ఉత్తర్వుల పత్రాలను అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు అందజేశారు. మినీలో కార్యకర్తలుగా పనిచేసిన వారికి పదోన్నతులు కల్పించారు. పదో తరగతి పాసైన వీరందరికి ఇప్పటి వరకు రూ.7వేల జీతం ఇస్తుండగా ఇకపై రూ.11,500 ఇవ్వనున్నారు. ఈ అన్ని కేంద్రాలకు ఆయా పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. అప్పట్లో శివారు కాలనీల్లో అంగన్‌వాడీ సేవలందించేందుకు ఏర్పాటు చేయగా, కాలనీలు విస్తరించడంతో సెంటర్లలో చిన్నారులు, బాలింతలు, గర్భిణల సంఖ్య పెరగడంతో మెయిన్ కేంద్రాలుగా వీటికి అవకాశం కల్పించారు. జిల్లాలో మరో 71 కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాల్సిన మినీ కేంద్రాలున్నట్టు ఐసీడీఎస్ పీడీ పి.శారద తెలిపారు.

అత్యధికంగా చింతలపూడిలోనే..

జిల్లా వ్యాప్తంగా చింతలపూడిలోనే ఎక్కువ కేంద్రాలు - మిగతా 8వ పేజీలో

22ఏ భూముల.. కథ తేలేనా!

- కలెక్టరేట్‌లో 16న మెగా గ్రీవెన్స్‌సెల్
- ప్రజలు, ప్రైవేట్ వ్యక్తుల నుంచి వినతుల స్వీకరణ

(ఏలూరు-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో నిషేధిత జాబితాలో చేర్చిన భూములకు పరిష్కార మార్గం యోచించే దిశగా యంత్రాంగం కసరత్తులను ఆరంభించింది. ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భూములను కొన్నేళ్లుగా 22ఏ కింద నిషేధిత జాబితాలో చేర్చడంపై పలువర్గాల ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ శాఖలైన రెవెన్యూ, కలెక్టరేట్, రిజిస్ట్రేషన్, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూనే ఉన్నారు. రిజిస్ట్రేషన్ అధికారులు రెవెన్యూ లేదా కలెక్టర్ నుంచి నిషేధంపై నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకొస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని చెబుతుండడంతో ఈ భూముల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందాన నిలిచిపోయాయి. కొంతమంది రాజకీయ నాయకులు రెవెన్యూ సిబ్బందితో కుమ్మక్కై ప్రభుత్వ భూములు దక్కించుకునే ప్రయత్నాల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇటీవల కాలంలో కొన్ని భూములను ఫ్రీహోల్డ్‌లో పెట్టింది. ఈ గడువును అర్నెళ్లకు పొడిగిస్తూ వస్తోంది. ప్రధానంగా అసైన్డ్ చేసిన, దేవాలయ కౌలు భూముల్లోను ఈ సమస్యలు చోటు చేసుకున్నాయి. దీనిపై గత నెలలో జరిగిన జిల్లా సమీక్షా కమిటీ సమావేశం (డీఆర్‌సీ)లో గంటపాటు చర్చకు దారితీసింది. అజెండాలో 22ఏ అంశంపైన చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, మరో మంత్రి కొలుసు పార్థసారథి దీనికి పరిష్కార మార్గాలను అన్వేషించాలని తీర్మానించారు. ఈ నేపథ్యంలో ఈనెల 16న ఉదయం 10 గంటల నుంచి కల్టెరేట్‌లో 22ఏ నిషేధిత భూముల వ్యవహారంపై జిల్లాలోని ఆర్డీవోలు, తహసీల్దార్లు, రిజిస్ట్రేషన్‌శాఖ జిల్లా అధికారులు ఆధ్వర్యంలో మెగా గ్రీవెన్స్ డేను చేపట్టాలని యంత్రాంగం నిర్ణయించింది.



ఏలూరులోని విజయగార్డెన్స్‌లో నిషేధిత జాబితాలో చేర్చిన స్థలాలు, ఇళ్లు

125 అర్జీలు పెండింగ్‌లోనే...

జిల్లాలో 22ఏ కింద నిషేధిత భూముల్లో చేర్చినవి 125 దర ఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రధానంగా నూజివీడులోనే 40కు పైబడి ఈ రకంగా ప్రజలు దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. భూములను నిషేధిత జాబితాల్లో చేర్చడం వెనుక రెవెన్యూ అధికారులు తప్పిదాలు కొంతవరకు కారణం. ఎండోమెంట్, ఇతర స్థలాలకు గతంలో ఆక్రమిత పట్టాలకు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్లతో ఉన్నవి కూడా జాబితాలో చేర్చడానికి ఆస్కారం ఉంది. కొంతమంది డి ఫాం పట్టా భూములు అనుభవించడానికి అవకాశం ఇస్తే అమ్మేసుకున్న బాపతు కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చినట్టు తెలుస్తోంది. ఇటీవల పీజీఆర్‌ఎస్, కమిషనర్లు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారుల చుట్టూ ఈ తరహా భూములు విషయంపై ప్రజలు కాళ్లరిగేలా - మిగతా 8వ పేజీలో



ఆర్‌ఆర్‌పేటలో డీసీసీబీ బ్రాంచ్ వద్ద నిరసన తెలుపుతున్న సొసైటీ ఉద్యోగులు

కదంతొక్కిన సొసైటీ ఉద్యోగులు

ఏలూరు,డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):సహకార సొసైటీ ఉద్యోగులు తమ అపరిష్కృత డిమాండ్ల పరిష్కారం కోరుతూ జిల్లాలోని 16 డీసీసీబీ బ్రాంచి కార్యాలయాల వద్ద సోమవారం కదం తొక్కారు. ప్రతీ బ్రాంచి పరిధిలోని సొసైటీలకు చెందిన ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు. నెలరోజుల పాటు వివిధ ఆందోళనలకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించగా 12వ తేదీన మరోమారు జిల్లా సహకార కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. నిరసనలో పూజారి సుబ్బారావు, ఆర్‌ఎస్‌వీ ప్రసాద్, బీవీవీఎస్ ప్రసాద్,భాను పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ : జేసీ



ఏలూరు రూరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జేసీ డా.ఎంజె అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా స్థాయి పీజీఆర్‌ఎస్ నిర్వహించారు. జేసీతో పాటు డీఆర్వో విశ్వేశ్వరరావు, ఆర్డీవో అచ్యుత అంబరీష్, డీఆర్డీఏ పీడీ విజయరాజు 363 అర్జీలు స్వీకరించారు.

ఎస్పీ కార్యాలయంలో 48 ఫిర్యాదులు

ఏలూరు క్రైం : మొబైల్ ఫోన్లను వినియోగించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సైబర్ నేరాలకు గురి కావద్దని ఎస్పీ కేపీఎస్ కిశోర్ సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో ఏఎస్పీ సూర్యచంద్రరావుతో కలిసి 48 ఫిర్యాదులను స్వీకరించారు.

మిల్లర్ల మాయాజాలం!

- తేమ శాతం, రంగు మారడం సాకుగా అదనంగా ధాన్యం ..
- క్వింటాకు రూ.250 వరకు నష్టపోతున్న రైతులు
- యడవల్లి రైతు సేవా కేంద్రంలో జిల్లా అధికారుల తనిఖీలు

లింగపాలెం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల హవా నడుస్తోంది. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో నగదు చెల్లిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా క్షేత్రస్థాయిలో కొందరు మిల్లర్ల మాయాజాలంలో చిక్కుకుని మోసపోతున్నారు. ఆ మిల్లర్లు తేమశాతం, రంగు మారడం వంటి అంశాలను సాకుగా చూపి క్వింటాల్‌కు మూడు నుంచి నాలుగు కిలోల వరకు అదనంగా తీసుకుంటున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లింగపాలెం మండలంలో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు 2,700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్నారు. ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసే సమయంలో 40 కిలోల బస్తాకు అదనంగా కేజీన్నర వరకు సేకరించి వాహనాల ద్వారా మిల్లర్లకు తరలిస్తున్నారు. కొందరు మిల్లర్లు తూనిక కాటాల వద్ద తూయించిన బరువులో నాణ్యతా ప్రమాణాలను సాకుగా చూపి ధాన్యం బరువులో కోత విధిస్తున్నారు. ఈ క్రమంలో మిల్లు వద్దకు వెళ్లిన ధాన్యం తిరిగి ఇంటికి తీసుకురాలేక మిల్లర్ల మాటకు తల వంచే పరిస్థితి రైతులకు ఏర్పడుతోంది.



లారీలో ఎగుమతి చేస్తున్న ధాన్యం

దీంతో రైతులు క్వింటాకు రూ.250 వరకు నష్టపోతున్నారు. మిల్లర్లు తేమశాతం, రంగు మారడం సాకుగా చూపుతూ ఇష్టారాజ్యంగా కోతలు విధిస్తున్నారని 24 గంటల్లో నగదు జమ చేస్తున్నామంటూ గొప్పలు చెబుతున్న అధికారులు రైతుల సమస్యలపై దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.



యడవల్లి కేంద్రంలో తనిఖీలు

మండలంలో యడవల్లిలో ఒక రైతు వద్ద నుంచి రైసుమిల్లు యజ మాని ఒకరు పది హేనువేల రూపాయలు వసూలు చేశాడంటూ ఆదివారం సామా జిక మాధ్యమాల్లో వైరలవ్వడంతో పౌర సరఫరాలశాఖ జిల్లా మేనేజర్ శివరామకృష్ణ, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్‌బాషా, తహసీల్దార్ నజీముల్లాషా యడవల్లి రైతు సేవా కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. స్థానిక రైతు, మిల్లర్ల వద్ద నుంచి వివరాలు సేకరించారు. రైతుల వద్ద నుంచి ధాన్యం తేమశాతం 17 శాతం వచ్చాక మాత్ర మే సేకరించాలని, మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. యడవల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంపై వచ్చిన ఫిర్యాదులపై నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు. వారివెంట మండల వ్యవసాయాధికారి వి.ప్రదీప్‌కుమార్, రైతులు ఉన్నారు.

అమ్మో.. చలి!

- మూడు రోజులుగా వణికిస్తున్న చలి గాలులు

ప్రాథమిక తరగతులకూ ప్రత్యేక కార్యాచరణ ఖరారు!

■ లోపలి పేజీలో..

రేపటి నుంచి టెట్

- పరీక్షార్థుల్లో ఇన్‌సర్వీస్ టీచర్లు ?
- ఏలూరులో రెండు కేంద్రాలు.. 3,341 మంది అభ్యర్థులు

ఏలూరు అర్బన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్-2025) బుధవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. కంప్యూటర్ ఆధారిత(సీబీటీ) విధానంలో జరిగే ఈ పరీక్షలు ఈనెల 21వ తేదీ వరకు రోజుకు రెండు సెషన్లలో ఉదయం 9:30 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ పరీక్షలకు ఏలూరులోని సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్‌ఈ పాఠశాల, వట్లూరు సీఆర్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలను పరీక్ష కేంద్రాలుగా ఎంపిక చేయగా మొత్తం 3,341 మంది అభ్యర్థులను కేటాయించారు. సిద్ధార్థ క్వెస్ట్‌కు రోజుకు 175 మంది, సీఆర్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు 200 మంది చొప్పున హాజరయ్యేలా షెడ్యూలును ఖరారు చేశారు. ఈ నెల 18న పరీక్ష ఉండదు. ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ క్వాలిఫై తప్పనిసరి అని సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశించడం, ప్రభుత్వం విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్‌లో వారు పరీక్షకు దరఖాస్తు చేసుకునేలా వెసులుబాటు కల్పించిన నేపథ్యంలో పరీక్షార్థుల్లో కొందరు టీచర్లు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించలేమని జిల్లా విద్యాశాఖవర్గాలు తెలిపాయి. ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపునివ్వాలని అభ్యర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పుపై ఉపాధ్యాయ సంఘాలతో పాటు, పలు రాష్ట్రాల ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్‌ను దాఖలు చేయగా, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలవారీగా ఇన్‌సర్వీస్ టీచర్ల వివరాలను ఇటీవల కోరిన విషయం విదితమే. ఈ ప్రయత్నాల ఫలితం ఎలావున్నా తాజాగా జరుగుతున్న టెట్‌ను రాసేందుకే పలువురు ఇన్‌సర్వీస్ టీచర్లు ఆసక్తి కనబరచడం గమనార్హం.

విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన

- గొల్లవాతిప్ప పాఠశాల ఉపాధ్యాయుడి సస్పెన్షన్

భీమవరం రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం గొల్లవానితిప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (గణితం)గా పనిచేస్తున్న బి.సుధీర్‌బాబు విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు విధుల నుంచి సస్పెండ్ చేసినట్టు జిల్లా విద్యాశాఖాధికారి ఈవీవీఎస్‌ఎస్‌ఎస్‌బీఎల్ నారాయణ తెలిపారు. ఈ ఘటనపై ఈనెల 5వ తేదీన సాయంత్రం తమకు ఫిర్యాదు అందిందని, దీనిపై విచారణ చేసి ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్టు తెలిపారు.

క్రాస్ కంట్రీ జట్ల ఎంపిక


క్రాస్‌కంట్రీకి ఎంపికైన పశ్చిమ గోదావరి జిల్లా జట్టు

తణుకు, డిసెంబరు (ఆంధ్రజ్యోతి): జిల్లా అండర్-16,18,20 మహిళ లు, పురుషుల క్రాస్ కంట్రీ (రోడ్ రన్) జట్ల ఎంపికలు సోమవారం నిర్వహించారు. ఎంపికలు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో డిమార్ట్ వద్ద జరిగినట్టు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నుకు సూర్యనారాయణ చెప్పారు. పోటీలకు జిల్లా నలుమూలలు నుంచి 200మంది క్రీడాకారులు హాజరైనట్టు తెలిపారు. వారిలో 22మందిని ఎంపిక చేశామన్నారు. ఎంపికైన జట్టు ఈనెల 24న పెద్దాపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. పోటీలను నంమ ఆధ్యక్షుడు చింతకాయల సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి కె.బాబురావు, వ్యాయామ ఉపాధ్యాయులు కె. ఈశ్వర్ పాల్గొన్నారు.

పారా అథ్లెటిక్స్‌లో రామకృష్ణ ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థి రామకృష్ణను అభినందన

పాలకోడేరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 6వ తేదీన భీమవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీల్లో పాలకోడేరు మండలం మోగల్లు ఎస్ఎంఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కె. రామకృష్ణ మూడు బంగారు పతకాలు సాధించినట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కెసూర్య తెలిపారు. 100 మీటర్ల రన్నింగ్ రేస్, షాట్‌పుట్, డిస్కస్ త్రో పోటీల్లో పతకాలు సాధించాడని తెలిపారు. విద్యార్థిని సర్పంచ్ మల్లిపూడి కృష్ణకుమారి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రినాథ్ తదితరులు అభినందించారు.

పరీక్షా పే చర్చకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

ఏలూరు అర్బన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీతో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమం పరీక్షా పే చర్చ-2026 (పీపీసీ)కి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని, ఇది జనవరి 11వ తేదీ వరకు జరుగుతుందని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కో-ఆర్డినేటర్, దూబచర్ల డైట్ కేంద్రం ప్రిన్సిపాల్ ఎం.కమలకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. ఏలూరుజిల్లా డీఈవో నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారని వివరించారు. పీపీసీ-2026 పోర్టల్‌ద్వారా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇందులో పాల్గొనవచ్చునన్నారు. ప్రధానమంత్రిని నేరుగా కలుసుకునే అవకాశానికి ఈ పోర్టల్‌లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుందని వివరించారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతంచేసేందుకు, మరిన్ని వివరాల కోసం సంప్రదించేందుకు ఉమ్మడి జిల్లాలోని రెండు జిల్లాలకు వేర్వేరుగా డైట్ లెక్చరర్లను నియమించినట్లు తెలిపారు. అన్ని మండలాల్లో రిజిస్ట్రేషన్లు వేగవంతమయ్యేందుకు వీరు పర్యవేక్షిస్తారన్నారు.

పర్యవేక్షకుల వివరాలివే..

ఏలూరుజిల్లాకు సంబంధించి వై.స్వరాజ్య శ్రీనివాస్ (ఫోన్ నంబరు 73821 81182), సీహెచ్.గోవిందరాజులు (86399 31818), శామ్యూల్ సంజీవ్(99123 08303). పశ్చిమగోదావరిజిల్లాకు సంబంధించి ఎం.విజయప్రసన్న (99492 62953), బి.జ్యాన్సన్ (70137 81688)లను పీపీసీ-2026 రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సమాచారం నిమిత్తం సంప్రదించేందుకు పర్యవేక్షకులుగా నియమించినట్టు డైట్ ప్రిన్సిపాల్ వివరించారు. రిజిస్ట్రేషన్లకు ఇన్నోవేటివ్‌ఇండియా.మైగవ్.ఐఎన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

ఈవోపై పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు

జంగారెడ్డిగూడెం/ఏలూరు రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): గోకుల పారిజాతగిరి వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఈవో ఆలగర్ శ్రీనివాస్ అక్రమ పద్ధతిలో పదోన్నతి పొంది ఈవోగా విధులు నిర్వహిస్తున్నారని పట్టణానికి చెందిన అన్నంరెడ్డి గోపాలరావు సోమవారం ఏలూరులో జరిగిన పీజీఆర్ఎస్‌లో జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దేవస్థాన సొమ్ము దుర్వినియోగం చేశారని, విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ విషయమై గోకుల పారిజాతగిరి ఈవో ఆలగర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అవన్నీ అసత్య ఆరోపణలని కొట్టిపారేశారు. ఐటీఐఎ స్థానిక శ్రీ సీతారామ స్వామి దేవస్థానానికి చెందిన 34 ఎకరాల పామాయిల్ తోటను స్వాధీనం చేసుకున్నామని, అందులో పది ఎకరాలను ఆక్రమించుకున్న ఆక్రమణదారుడైన అన్నం రెడ్డి గోపాలరావు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. గోపాలరావు దేవస్థానానికి సుమారు రూ.6 లక్షలు బకాయి పడడంతో ఆతని ఆస్తుల అటాచ్ చేయడానికి ఉన్నతాధికారుల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆక్రమణ అనుభవిస్తున్న దేవస్థాన భూమిని దేవదాయ శాఖ తరపున స్వాధీనం చేసుకున్నందుకే తనపై అక్కసుతో ఇలా లేని ఆరోపణలు, ఫిర్యాదులు చేస్తున్నట్లు తెలిపారు.

'శంబాల' ఏ ఒక్కరినీ నిరాశపర్చదు'


విలేకరులతో మాట్లాడుతున్న హీరో ఆది

భీమవరం టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): శంబాల చిత్రం ఏ ఒక్కరినీ నిరాశపర్చదని, అందరినీ ఆకట్టుకునేలా ఉంటుందని, ఈనెల 25న ఈ చిత్రం విడుదల అవుతుందని హీరో ఆది సాయి కుమార్ అన్నారు. శంబాల చిత్ర ప్రమోషన్‌లో భాగంగా సోమవారం భీమవరంలో సందడి చేశారు. ముందుగా మావుళ్ళమ్మ అమ్మవారిని హీరో ఆది, హీరోయిన్ అర్చన అయ్యర్, నటులు ఇంద్రనీల్ దర్శించుకున్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో హీరో ఆది మాట్లాడుతూ కంటెంట్ బాగుంటేనే జనాలు థియేటర్‌లకు వస్తున్నారని, అలాంటి డిఫరెంట్ కంటెంట్‌తో మీ ముందుకు వస్తున్నామని అన్నారు. అన్నీ అద్భుతంగా ఉంటాయని, ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ మూవీని రూపొందించారన్నారు. 1980 నాటి పల్లెటూరి వాతావరణంలో ఈ కథ కొనసాగుతుందని, మారుమూలప్రాంతంలో నిండిన ఆ గ్రామంలో జరిగే అతీంద్రియ పరిణామాలు ప్రేక్షకులకు ఆసక్తి కలిగించేలా ఉంటాయన్నారు. భౌగోళిక శాస్త్రవేత్తగా ఓ ఛాలెంజింగ్ రోల్‌లో నటిస్తున్నానని, ఈ చిత్రంలో రెండు పాటలు ఉన్నాయని అన్నారు. ఈ సినిమా మొత్తం ఉత్కంఠంగా సాగుతుందని, ఈనెల 25న క్రిస్మస్ సందర్భంగా విడుదల అవుతుందన్నారు. బాలకృష్ణ నటిస్తున్న అఖండ-2 కూడా ఆదే రోజు వస్తుందేమో అని మాతో కంగారు కూడా ఉందని అన్నారు. హీరోయిన్ అర్చన మాట్లాడుతూ శంబాల లాంటి అద్భుతమైన చిత్రంలో మంచి పాత్రను పోషించడం ఆనందంగా ఉందని అన్నారు. ఇంద్రనీల్ మాట్లాడుతూ శంబాల నాకు కమ్ బ్యాక్ మూవీ అవుతుందని, అందరూ ఎంజాయ్ చేసేలా ఈ సినిమా ఉంటుందన్నారు. కొత్తపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణానికి ప్రమాదం



రైతులకు అవగాహన కల్పించాలంటున్న శాస్త్రవేత్తలు

నిప్పుతో వరి చేనుకు ముప్పు

గణపవరం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): వరి చేనుకు నిప్పు పెడితే పంటకు ముప్పు తప్పదని వ్యవసాయ శాస్త్రవేత్తలు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. వరిచేలల్లో ఎండుగడ్డిని కాల్చటం వలన తీవ్ర అనర్థాలు సంభవిస్తాయని అధికారులు అంటున్నారు. వరికోత యంత్రాలతో కోత కోసిన అనంతరం పొలంలో మిగిలిన గడ్డిమొక్కలు తొలగించడానికి కూలీలకు ఖర్చులు అధికం కావడంతో రైతులు గడ్డిని పొలంలో కాల్చి దానికి మొగ్గు చూపుతున్నారు. గడ్డిని చేలల్లో తగులబెట్టడం వలన సేంద్రియాలు తగ్గిపోతాయని, కాలుష్యం పెరిగి, భూసారం తగ్గుతుందన్నారు. దీని వలన రాబోయే దాళ్వాపంటలో రైతులకు ఎకరానికి రూ.2వేలు నుంచి 2500 వరకు ఖర్చవుతుందని చెబుతున్నారు. దీంతో పాటు వరిపంట ప్రాంత ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు, అలర్జీలు వచ్చే ప్రమాదాలు ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. గడ్డిని కాల్చడం వలన పొటాష్, యూరియా, భాస్వరం వంటి వాటిని తిరిగి పొందటానికి అధికంగా రైతులు ఎరువుల వాడాల్సి ఉంటుందన్నారు. రైతులకు దీనిపై అవగాహన లేక తమ చేలకు నిప్పుపెడుతున్నారని అన్నారు.

భూమిలో పోషకాలు నశిస్తాయి



ఆర్ఎస్.ప్రసాద్, మండల వ్యవసాయాధికారి, గణపవరం

వరిచేలకు నిప్పు పెట్టడం వలన భూమిలో ఉండే పోషకాలు పూర్తిగా నశిస్తాయి. వరికోతల అనంతరం చేలలో మిగిలిన గడ్డిని పలుచగా చేనంతా చల్లాలి. అలా చల్లిన గడ్డిపై ఎకరానికి నాలుగు బస్తాల సూపర్‌పాస్పేట్, అరబస్తా యూరియా కలిపి చల్లాలి. తరువాత దమ్ము చేస్తే గడ్డి త్వరగా కుళ్ళుతుంది. గడ్డి తగలబెట్టడం వలన చేలల్లో సేంద్రియ కార్బన్ తగ్గిపోవడంతో పాటు, భూమిపొరల్లో ఉండే పోషకాల లభ్యత తగ్గిపోతుంది. భూమిపొరల్లో ఉండే మొక్కలకు మేలు చేసే సూక్ష్మజీవులకు నష్టం వాటిల్లుతుంది. గడ్డి తగలబెట్టడం వలన కార్బన్‌డయాక్సైడ్, కార్బన్‌మోనాక్సైడ్, నైట్రేట్, ఆక్సైడ్, ఎక్కువగా విడుదలై వాతావరణంలో విలీనమై పర్యావరణం దెబ్బతింటుంది. గడ్డి తగలబెట్టిన గడ్డిద్వారా వచ్చే పొగవలన జంతువులకు, పశువులకు ప్రాణహాని, ఆస్వాచ్చ ప్రమాదం ఉంది.

ప్లాస్టిక్ భూతం


కొమ్మరలో రోడ్డు పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు

ఆచంట, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ నిర్మూలనపై యంత్రాంగం శీతకన్ను వేస్తోంది. దీంతో రూపాయలు పక్కన కుప్పలుగా పేరుకుపోతోంది. తగరపు సంచులను ప్రభుత్వం నిషేధించినా అమలైనా దాఖలాలు కన్పించడం లేదు. అధికారులు ఊదాసీనంగా వ్యవహరిస్తుండడంతో పంచాయతీల్లో అమలు కావడంలేదు.

అన్నిచోట్లా ప్లాస్టిక్ కవర్ల వినియోగం

గ్రామాలు, పట్టణాల్లో హోటళ్ళు, టిఫిన్ సెంటర్లు, కూరగాయలు, చేపలు, మాంసం దుకాణాలు, చిల్లర దుకాణాలు, తోపుడు బండ్ల వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్నారు. వాడిన‌వి ఎక్కడపడితే అక్కడ దర్శనమివ్వడం ఆందోళన కల్గిస్తుంది.

అక్కడ అలా.. ఇక్కడ ఇలా!

ట్రాక్టర్ ఎండు గడ్డి ధర మెట్టలో రూ.10 వేలు.. డెల్టాలో రూ.6,500 రూ. 4 వేలు

ఎండు గడ్డి ధరలు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఒకే విధంగా లేవు. మెట్టలో ధరలు ఆకాశాన్నంటుతుండగా డెల్టాలో మాత్రం బాగా తగ్గాయి. మెట్టలో వాణిజ్య పంటలకు ఎక్కువగా రైతులు ప్రాధాన్యం ఇస్తుండటంతో అక్కడ వరి పంట తక్కువగా ఉంటుంది. దీనితో ఎండు గడ్డికి డిమాండ్ ఏర్పడింది. డెల్టాలో సహజంగా నీటి వనరులు ఎక్కువగా ఉండటం వల్ల వరి పంటకు అనుకూలంగా ఉన్నది. ఈ పరిస్థితుల్లో మెట్టలో ఎండు గడ్డికి డిమాండ్ ఏర్పడింది.

దూరాన్ని బట్టి గడ్డి ధర పెరుగుదల



బుట్టాయగూడెం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):పశ్చిమ ఏజెన్సీ మెట్ట ప్రాంతాల్లో ఎండుగడ్డికి డిమాండ్ ఏర్పడింది. నిత్యం పదుల సంఖ్యలో ఎండుగడ్డి ట్రాక్టర్లు ఏజెన్సీ మెట్ట ప్రాంతాలకు తరలివస్తున్నాయి. దూరాన్ని బట్టి ట్రాక్టరు గడ్డిని రూ.8 వేల నుంచి 10 లేదా 12 వేలకు విక్రయిస్తున్నారు. విడిగా ఉన్న గడ్డికి ఒక రేటు, కట్టలు కట్టిన గడ్డికి మరొక రేటుతో గడ్డి యజమానులు అమ్మకాలు జరుపుతున్నారు. విడిగా ఉన్న ఎకరంలోని గడ్డి ట్రాక్టర్‌లో లోడు చేసి 8వేల నుంచి 10 వేల వరకు దూరాన్ని బట్టి అమ్ముతుండగా కట్టలు కట్టిన గడ్డిని ఎకరం 60 నుంచి 70 కట్టలు కట్టి దూరాన్ని బట్టి 140 రూపాయలు పైనే ఒక్కో కట్టను అమ్ముతున్నారు. జలాశయాల కింద వరిపంటను సాగుచేసిన రైతుల నుంచి వ్యాపారులు ఎకరాల చొప్పున కొనుగోలు చేసి ఏజెన్సీ మెట్ట ప్రాంతాలకు తరలిస్తూ అమ్మకాలు జరుపుతున్నారు.

వాణిజ్య పంటలపైనే ఆసక్తి

ఏజెన్సీ, మెట్ట ప్రాంతాల్లో వాణిజ్య పంటలైన వర్జీనియా పొగాకు, మొక్కజొన్న, ప్రత్తి ఇతర పంటలపై మోజు పెంచుకున్న రైతులు వరిపంటను సాగుచేయడం ఆయనే చెప్పారు. బోర్ల కింద మహా అయితే 500 నుంచి 1500 ఎకరాలకు వరిపంట మించదు. అందుకే ఏజెన్సీలో ఎండుగడ్డికి ఎక్కడలేని డిమాండ్ ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని జలాశయాలు, పంటకాల్వల కింద వరిని సాగుచేసిన రైతుల కోతలు అనంతరం గడ్డిని ఏజెన్సీకి తరలిస్తుండగా ఇక్కడి పశువుల యజమానులు గడ్డి దొరికే సమయంలో కొనుగోలు చేసి ముందుగానే జాగ్రత్త చేస్తారు. ప్రతిఏటా వందల సంఖ్యలో ఎండుగడ్డి ట్రాక్టర్లు ఏజెన్సీ, మెట్ట ప్రాంతాల్లో దర్శనమిస్తుంటాయి. ఎండుగడ్డి వ్యాపారంలో దళారుల పాత్రను కొట్టిపారేయలేము. అప్పుడప్పుడు కృత్రిమ కొరతను సృష్టిస్తూ సొమ్ములు చేసుకుంటారు. ఇప్పటికే వందల ట్రాక్టర్ల ద్వారా ఎండుగడ్డి ఏజెన్సీ మెట్ట ప్రాంతాలకు చేరుకున్నది.

తగ్గిన గడ్డి ధర

భీమవరం రూరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సార్వా పంట మాసూళ్లతో వాతావరణం అనుకూలం. ఎండుగడ్డి మాసూళ్లకు వీలుగా మారింది. దీంతో ఎండుగడ్డి నరసపైన ధరకు దొరుకుతున్నది. గతంలోకంటే ట్రాక్టర్ గడ్డి రూ. 4 వేలు తక్కువగానే అందుబాటులో ఉంటున్నది. గత ఏడాది సార్వా పంటలో పంట సాగు తక్కువ నాణ్యత మాసూళ్ల సమయంలో వర్షాలు పడి గడ్డి పాడయ్యింది. దీంతో అప్పట్లో ట్రాక్టర్ గడ్డి రూ. 10 వేల పైగా ధర పలికింది. ఇప్పుడు ట్రాక్టర్ గడ్డి రూ. 6500లకు అమ్మకాలు చేసుకున్నారు. సార్వా గడ్డిపైనే రైతులు ఎక్కువ మక్కువ చూపుతారు. పశువుల మంచుల వాడకం తక్కువ ఉంటుంది. అందువల్ల పశువులకు ఎక్కువ గడ్డి నిల్వ చేసి కోవడానికి ప్రయత్నిస్తారు. ఈసారి కావలసిన గడ్డి సరిపడ ధరకు అందుబాటులో వస్తుంది. వారం రోజులుగా ఎండుగడ్డి నిల్వలు అన్ని ప్రాంతాల్లో చేస్తున్నారు.

3 లక్షల 65 వేల టన్నులు గడ్డి అవసరం

పశువు ఒకటి రోజుకి 5 కేజీల ఎండుగడ్డి తింటుంది. దాని ప్రకారం జిల్లాలోని 2 లక్షల 36 వేల పశువులకు 3 లక్షల 65 టన్నుల గడ్డి అవసరం ఉంటుంది. ఈ సార్వా పంటలో రెండు లక్షల పైగా టన్నుల గడ్డిని భద్రపరచడానికి రైతులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఏడాది సార్వా సాగు 2 లక్షల 17 వేల ఎకరాలలో సాగింది. వాతావరణం అనుకూలం కావడంగా పంటతోటు బాగా తయారయ్యాయి. ఎండుగడ్డి బాగానే వస్తుంది. దీంతో ఆయా ప్రాంతాల్లోని రైతులు గడ్డిని గట్టుకు చేర్చుకుని మోదులుగా చేస్తున్నారు.

గడ్డి మాసూళ్లలో సులువు విధానం

ఎండుగడ్డి మాసూళ్లకు సులువు విధానం అందుబాటులోకి వచ్చింది. వరికోత యంత్రం మాసూళ్లు చేసిన చేలలో ఎండుగడ్డి మాసూళ్ళు యాంత్రిక పనిముట్లతో చేస్తున్నారు. ట్రాక్టర్‌కు ఎటాచ్ చేసి ఉంటే పనిముట్లు గడ్డిని నాటుగా మోపుగా చుడుతుంది. అలా చుట్టినందుకు రూ. 30 వసూలు చేస్తున్నారు. రైతుకు కూలీలు అవసరం లేకుండానే ఎండుగడ్డి మోపులుగా మారుతుంది. ఇప్పుడు అలానే ఎక్కువ మాసూళ్ళు చేస్తున్నారు.

బ్రహ్మ కమలాలు కనువిందు

ఒకే చెట్టుకు 128 పుష్పాలు

పూలను ఆలయాలకు పంపుతున్న దంపతులు



జంగారెడ్డిగూడెంలో వికసించిన బ్రహ్మ కమలాలు

జంగారెడ్డిగూడెం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన కరుటూరి వెంకట సుబ్బారావు, సుజాత ఇంటి వద్ద కనువిందు చేస్తున్నాయి. హిందూ సాంప్రదాయంలో ప్రత్యేక స్థానం ఉన్న ఈ బ్రహ్మ కమలాలు హిమాలయాల్లో మాత్రమే లభిస్తాయి. భక్తిభావం కలిగిన వారు, మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచే వారు మాత్రమే ఇటువంటి అరుదైన పుష్పాలను పెంచుతారు.

అర్ధరాత్రి మాత్రమే పూస్తాయి

ఐదేళ్ల క్రితం తన సోదరుడితో హిమాచల్‌ప్రదేశ్ నుంచి చిన్న బ్రహ్మకమలం, పెద్ద బ్రహ్మ కమలం మొక్కలను తెప్పించానని, తన భార్య సుజాత ఎంతో ఇష్టంగా పెంచుతోందని సుబ్బారావు తెలిపారు. ప్రతి సం వత్సరం పది,పదిహేను కమలాలు మాత్ర మే పూస్తాయని, ఈ సంవత్సరం మాత్రమే డిసెంబరు 7వ తేదీ ఆదివారం రాత్రి పది గంటలకు ఒక చెట్టుకు ఏకంగా 128 బ్రహ్మ కమలాలు పూశాయని తెలిపారు. కమలాలు వికసిన తరువాత ఆదే రోజు తెల్లవారు జామున మూడున్నర గంటల వరకే ఉంటాయని తరువాత కుచించుకు పోతాయని తెలిపారు. గతంలో పట్టణంలో ఉన్న గంగానమ్మ,ముత్యాలమ్మ అమ్మవార్ల ఆలయాలలో పూజల కోసం అనేకసార్లు పంపించినట్లు తెలిపారు. స్వామి వారి అష్టోత్తర పూజకు సరిపడా ఒకే చెట్టుకు పూయడాన్ని తాను ప్రారంభంగా వెంకటేశ్వరస్వామి మహిమ వల్లనే 128 బ్రహ్మ కమలాలు పూశాయని సుజాత సంతోషం వ్యక్తం చేశారు. ఈ 108 బ్రహ్మకమలాలతో గోకుల పారిజా తగిరి వెంకటేశ్వర స్వామికి సోమవారం నాడు అష్టోత్తర శతనామార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరుదైన బ్రహ్మ కమలా లను స్వామివారికి అర్పించడం సంతోషంగా ఉందని సుబ్బారావు, సుజాత దంపతులు ఆనందం వ్యక్తం చేశారు.


జేసీకి వినతి పత్రం అందిస్తున్న జేఎస్‌పీ నాయకులు

జిల్లా కేంద్రంగా నరసాపురాన్ని ప్రకటించండి

భీమవరం టౌన్/నరసాపురం టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంగా నరసాపురాన్ని ప్రకటించాలని కోరుతూ నరసాపురానికి చెందిన పలు సంస్థల ప్రతినిధులు పీజీఆర్ఎస్‌లో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డికి సోమవారం వినతి పత్రం అందించారు. ప్రదర్శనగా వచ్చిన ప్రతినిధులు ఆయనతో మాట్లాడారు. జిల్లాల పునర్విభజనలో తమకు అన్యాయం జరిగిందని వివరించారు. పార్లమెంట్ నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రంగా పరిగణలోకి తీసుకుని నరసాపురాన్ని జిల్లా కేంద్రంగా మార్పు చెయ్యాలని వారు కోరారు. తొలుత నరసాపురంలో లయన్స్‌క్లబ్ భవనం వద్ద సమావేశమైన జేఏసీ నాయకులు అక్కడి నుంచి కార్లలో ర్యాలీగా బయలుదేరివెళ్లారు. గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, చెన్నా రమేష్, కూనపరెడ్డి రంగారావు, అత్యూరి వెంకట నరసయ్య, దొండపాటి స్వామి, మునికోటి వెంకటేశ్వరావు, ఉదేటి వృత్తుంజయ, ఆదిరాజు ఏసు, వనమాల శ్రీనివాసరావు, పిండి ఆదినారాయణ పాల్గొన్నారు.

క్రిప్టో కరెన్సీ సంస్థలపై చర్యలేమిటి?

పార్లమెంట్‌లో ఎంపీ మహేశ్ ప్రశ్న



ఏలూరు టూటౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఏలూరు ఎంపీ మహేశ్ కుమార్ పార్లమెంట్‌లో పలు అంశాలను లేవనెత్తారు. మంత్రులను అడిగి సమాధానాలు రాబట్టారు. ఇందులో ముఖ్యమైన వాటిని పరిశీలిస్తే క్రిప్టో కరెన్సీ ఒకటి. కొన్ని క్రిప్టో కరెన్సీ సంస్థలపై అనేక ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. అలాంటి సంస్థలను ఎలా నియంత్రణ చేస్తున్నారు ఆదాయపు పన్ను చట్టం కింద నిబంధనలు పాటించని క్రిప్టో కరెన్సీ సంస్థలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఎంపీ మహేశ్ కుమార్ ప్రశ్నించారు. మహేశ్ ప్రశ్నకు కేంద్రమంత్రి చౌదరి సమాధానం ఇస్తూ మనీలాండరింగ్ కార్యకలాపాలు, ఉగ్రవాదానికి నిధులు సమకూర్చే సంస్థల నియంత్రణకు ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ నేతృత్వంలో వర్చువల్ అసెట్స్ సర్వీస్ ప్రొవైడర్లను రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు పాటించని రూ.40కోట్ల విలువైన లావాదేవీలు, రూ.125 కోట్ల లెక్కలు చూపని ఆదాయం బయటపడిందన్నారు. గత మూడేళ్లలో రూ.888.82 కోట్ల లెక్కలు చూపని ఆదాయం బయటపడిందన్నారు. వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.



డీఎస్పీ శ్రీవేదకు వినతిపత్రం అందిస్తున్న వైస్‌చైర్మన్ వెంకటరమణ, కౌన్సిలర్లు

కౌన్సిలర్ల నిర్బంధంపై ఫిర్యాదు

నరసాపురం టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కౌన్సిల్ సమావేశాన్ని పూర్తి చేసుకుని బయటకు వస్తుండే... చైర్‌పర్సన్‌తో పాటు మిగిలిన కౌన్సిలర్లను బయటకు వెళ్లనివ్వకుండా కార్యాలయ గేటుకు మాజీ కౌన్సిలర్ గోరు సత్తిబాబు తాళం వేసి నిర్బంధించాటా సోమవారం డీఎస్పీ శ్రీవేదకు వైస్‌చైర్మన్ వెంకటరమణ కౌన్సిలర్లతో కలిసి వినతిపత్రం అందించారు. పెట్రోల్ పోసి ఇక్కడే దహనం చేస్తామని బెదిరించారన్నారు. వైసీపీ కౌన్సిలర్ జయరాజు మరికొంత మంది సహకారంతో గేట్ తాళాలు పగలగొట్టి బయటకు తీసుకొచ్చారంటూ డీఎస్పీకి విన్నవించారు. కౌన్సిలర్లను నిర్బంధించిన సత్తిబాబుపై విచారించి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈకార్యక్రమంలో వీసీ కామన నాగిని, శ్యామల, పద్మ, దుర్గాభవాని, కాంతమ్మ, నబీనేటివల్లి సురేష్, శ్రీకాంత్, కామన బుజ్జీ పాల్గొన్నారు.

కాన్వెక్స్ మిర్రర్‌తో ప్రమాదాల నివారణ

పెదవేగిలో ఐదుచోట్ల ఏర్పాటు


కాన్వెక్స్ మిర్రర్‌తో పోలీస్ కానిస్టేబుల్

పెదవేగి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మలుపుల్లో తరచూగా ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు కాన్వెక్స్ మిర్రర్లు దోహదపడతాయని పెదవేగి ఎస్ఐ కె.రామకృష్ణ అన్నారు. దీనికోసం గుర్తించిన ఐదుచోట్ల కాన్వెక్స్ మిర్రర్లను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న మలుపులను గుర్తించి, ఆయా గ్రామాల్లోని పెద్దల సహకారంతో మలుపుల్లో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించేలా ఈ మలుపుల్లో అనువుగా కాన్వెక్స్ మిర్రర్లను ఉపయోగపడతాయని తెలిపారు. దీంతో ప్రమాదాలు జరిగే ఆవకాశాలు తగ్గుతాయని ఆయన వివరించారు. వాహనదారులు మలుపుల్లో ప్రమాదాలు జరుగకుండా వాహనాలను జాగ్రత్తగా నడపాలని ఎస్ఐ సూచించారు. పెదవేగి మండలంలో విజయరాయిలో రెండుచోట్ల, కవ్వగుంట, ఎంఆర్‌సీ కాలనీ, వంగూరు గ్రామాల్లోని ప్రమాదకర మలుపుల్లో ఈ మిర్రర్లను ఏర్పాటు చేశారు. మిగిలిన ప్రమాదకర మలుపుల్లోకూడా త్వరలోకాన్వెక్స్ మిర్రర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ప్రాథమిక తరగతులకూ ప్రత్యేక కార్యాచరణ ఖరారు!

ఏలూరు అర్బన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):కనీస అభ్యసనా సామర్థ్యాలు కూడా లేని ప్రాథమిక తరగతుల బాలబాలికలకు అదనపు తర్ఫీదునిచ్చి వారు ఆరో తరగతిలోకి ప్రవేశించే నాటికి లాంగ్వేజి సబ్జెక్టులు, సైన్సు, గణితంలో అభ్యసనా సామర్థ్యాలను సాధించే లక్ష్యంతో అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో డిసెంబరు 8 నుంచి వచ్చే ఏడాది మార్చి 24 వరకు అమలయ్యేలా 75 రోజుల కార్యాచరణ ప్రణాళికను విద్యాశాఖ సోమవారం ప్రకటించింది. దూబచర్ల డైట్ కేంద్రం విద్యార్థులతో అన్ని ప్రైమరీ స్కూళ్లలో 1 నుంచి 5 తరగతి వరకు చదువుతున్న బాలబాలికల అభ్యసనా సామర్థ్యాలను తెలుసుకునేందుకు ఎఫ్ఎల్ఎన్ (ఫండమెంటల్ లెర్నింగ్ అండ్ న్యూమరసీ)పేరిట నిర్వహిస్తోంది. జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 45,635 మంది బాలబాలికలు చదువుతున్నారు. ఇప్పటివరకు పూర్తయిన 97 శాతం సర్వే వివరాల ప్రకారం జిల్లాలోని 1549 ప్రాథమిక పాఠశాల ల్లో 50 శాతం మందికిపైగా పిల్లలకు కనీసం అక్షరాలు సైతం గుర్తించే సామర్థ్యాలు లేవని తేల్చారు. పూర్తి సర్వే వివరాలను విద్యాశాఖ రాష్ట్ర కార్యాలయానికే పంపాలన్న నిబంధన వల్ల సమాచారం కొంతే బహిర్గతమైంది. ఈ సర్వే నివేదిక ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలను మదించి, లోటుపాట్లను అధిగమించేందుకు 75 రోజుల కార్యాచరణను అన్ని పాఠశాలల్లో అమలుచేస్తారు. ఉదయం రెగ్యులర్ తరగతులు, మధ్యాహ్నం నుంచి ఎఫ్ఎల్ఎన్ కార్యాచరణ ప్రణాళికను అమలుచేస్తారు.

విద్యార్థులకు సర్వోదయ స్ఫూర్తి పురస్కారాలు

ఏలూరు అర్బన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): సర్వోదయ నాయకుడు, విద్యాదాత చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు 106వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 16న పెదనిండ్రకొలను గాంధీ భవన్‌లో సర్వోదయ స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఉమ్మడి జిల్లా సర్వోదయ మండలి ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. విద్య, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్వోదయ స్ఫూర్తి అవార్డులను అందజేస్తామన్నారు.

కరాటేలో సుష్మకు బంగారు పతకం


సుష్మను అభినందిస్తున్న వెంకటలక్ష్మి

ఏలూరు రూరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆత్మరక్షణ కల్పించడంతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని కల్పించే కరాటే లాంటి క్రీడల్లో ఆడపిల్లలు మరింతగా రాణించాలని రాష్ట్ర వడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఘంట సాల వెంకటలక్ష్మి సూచించారు. గుండుగొలను శ్రీవిద్యా హైస్కూల్లో 6వ తరగతి చదువుతున్న సుష్మ తూర్పు గోదావరి జిల్లా అనపర్తిలో ఆదివారం జరిగిన అటల్జీ ఏపీ స్టేట్ కరాటే ఛాంపియన్ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా వెంకటలక్ష్మిని ఆమె క్యాంపు కార్యాలయంలో సుష్మ, ఆమె తల్లితండ్రులు మర్యాదపూర్వకంగా కలిశారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి మరిన్ని పతకాలు సాధించాలని సుష్మను అభినందించారు.



కరాటే పోటీల్లో కుక్కునూరు విద్యార్థుల ప్రతిభ

కుక్కునూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కుక్కునూరుకు చెందిన శ్లోకా కాన్సెప్ట్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభ కనబరచి బహుమతులు కైవసం చేసుకున్నారు. తెలంగాణలోని ఖమ్మంలో జరిగిన పోటీల్లో శ్లోకా స్కూల్‌కు చెందిన 12 మంది విద్యార్థులు కరాటే పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం వీరికి సినీనటుడు సుమన్ మెడల్స్‌తో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. కరాటే కోచ్ డాన్ ముత్తు శిక్షణలో స్కూల్ పీఈటీ దేవి ఆధ్వర్యంలో విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు.

ఆరు రైళ్లు రద్దు

ఏలూరు క్రైం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న ప్రత్యేక రైళ్లల్లో ఆరు రైళ్లను ఆపరేషనల్‌రీజన్స్ (కార్యాచరణ కారణాలు)తో రద్దు చేస్తున్నట్లు సోమవారం ప్రకటించారు. రైల్ నంబరు 07144 చర్లపల్లి-నర్సాపురం ఈ నెల 25న రద్దు చేస్తున్నారు. రైల్ నంబర్ 07145 నర్సాపురం - చర్లపల్లిని ఈ నెల 26న రద్దు చేశారు. 07155 కాకినాడ టౌన్ -చర్లపల్లిని ఈనెల 25న రద్దు చేశారు. 07156 చర్లపల్లి - కాకినాడ టౌన్‌ను ఈనెల 26వ తేదీన రద్దు చేశారు. 07157 హైదరాబాద్ - కాకినాడ టౌన్‌ను ఈనెల 26న రద్దు చేశారు. 07158 కాకినాడ టౌన్ - హైదరాబాద్‌ను ఈనెల 27న రద్దు చేశారు.

సైబర్ నేరగాళ్లకు కరెంట్ అకౌంట్లు సమకూర్చిన ఆరుగురి అరెస్ట్

ఎండాడ (విశాఖపట్నం), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కొందరు టెలిగ్రామ్ ఛానల్ ద్వారా ముఠాగా ఏర్పడి పలువురి నుంచి కరెంట్ అకౌంట్లను సమీకరించి సైబర్ నేరగాళ్లకు సరఫరా చేస్తున్న అనకాపల్లి, గుంటూరు, కాకినాడ, పశ్చిమ గోదావరి, బాపట్ల జిల్లాలకు చెందిన ఆరుగురిని అనకాపల్లి, సామర్లకోట ప్రాంతాల్లో పట్టుకుని సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఎంవీపీ కాలనీలో సెక్టార్ -1 సాయికామాఖ్య రెసెడెన్సీలో నివసిస్తున్న ఎరువురు రజనీకుమారి (63) అనే మహిళకు ఈ ఏడాది మే నెలలో మోహనకుమార్ అనే వ్యక్తి నుంచి కాల్ వచ్చింది. హవాలా లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు లభించడంతో, కేసు నమోదు చేశామని, అరెస్ట్ చేస్తామని ఆమెను బెదిరించాడు. రెండు రోజుల తర్వాత మరో వ్యక్తి కాల్ చేసి కేసు లేకుండా చేయడానికి డబ్బులు డిమాండ్ చేశాడు. డబ్బు చెల్లించకపోతే ముంబై డివిజన్ సెల్‌లో పెడతామని హెచ్చరించడంతో బెదిరింపులకు భయపడి తన కనకమహాలక్ష్మీ అకౌంట్ నుంచి రూ.8.5 లక్షల నగదును వారి అకౌంట్‌కు బదిలీ చేసింది. దర్యాప్తులో నగదు బదిలీ తీరును పరిశీలించగా కొందరి కరెంట్ అకౌంట్స్‌లోకి వెళ్లినట్లు గుర్తించారు.

కమీషన్ కోసం కక్కుర్తి పడి కరెంట్ అకౌంట్లను సైబర్ నేరగాళ్లకి అందించిన అనకాపల్లి జిల్లాకు చెందిన ముదపక నరసింగరావు, బాపట్ల జిల్లాకు చెందిన జంపాల సందీప్, కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన వీరేటి సత్యనారాయణ, గుంటూరు జిల్లాకు చెందిన డమర్లబాల ఫణికుమార్, భీమవరానికి చెందిన జవ్వాడి రామాంజనేయులు, కాకినాడకు చెందిన సతీష్‌చంద్రలను సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు.

ఏలూరు కలెక్టరేట్ వద్ద దళిత సేన ధర్నా

ఏలూరు రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ బడుగు బలహీన వర్గాలవారు నివసించే గ్రామాలలో మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి, జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు బడుగు బలహీన వర్గాలు నివసించే అనేక ప్రాంతాలలో శ్మశాన వాటికకు స్థలాలు లేని గ్రామాలకు స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దళిత సేన ఏలూరు జిల్లా అధికార బల్లా రవికుమార్ పాల్గొన్నారు.

తొండమెట్ట భూమిలో సాగు చేస్తున్న రైతులకు రక్షణ కల్పించాలి

కొయ్యలగూడెం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):యర్రంపేట తొండమెట్ట భూమిలో వ్యవసాయం చేసుకుంటున్న నిరుపేదలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి ఆంజనేయరాజు కోరారు. సోమవారం తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎర్రంపేట పరిధిలోని సర్వేనెంబర్ 245, తదితర సర్వే నెంబర్‌లలోని పోరంబోకు కొండమెట్ట భూమిని 46మంది నిరుపేద ప్రజలకు 2005లో పట్టా లిచ్చారని అయితే పేదలు ఆ భూమిలో వ్యవసాయం సాగు చేసుకుంటుంటే కొంతమంది సంపన్నులు అడ్డుకుని వ్యవసాయం చేసుకోనివ్వడం లేదన్నారు.

చికెన్ వ్యర్థాల వాహనం పట్టివేత

పెదపాడు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): చేపల చెరువుల్లో మేతగా వేసేందుకు చికెన్ వ్య ర్థాలు తరలిస్తున్న వాహనాన్ని పెదపాడు మం డలం వడ్డిగూడెం సమీపంలో స్వాధీనం చేసు కున్నట్లు ఎస్.ఐ. కట్టా శారదా సతీష్ తెలిపారు. వాహనంతో పాటు చికెన్ వ్యర్థాలు స్వాధీనం చేసుకుని వాహనయజమాని, డ్రైవర్‌లపై పోలీ సులు కేసు నమోదు చేశారు.


మంచు కురిసే వేళలో.. : ఉదయం ఏడున్నర గంటల సమయంలో ఏలూరు హైవేపై వీడని మంచు..

అమ్మో.. చలి!

మూడు రోజులుగా వణికిస్తున్న చలి గాలులు

- 14 డిగ్రీలకు పడిపోయిన కనిష్ఠ ఉష్ణోగ్రతలు
- ఏజెన్సీలో మరీ అధికం.. ప్రజలు బెంబేలు
- చలి కారణంగా వ్యాధులు విజృంభణ

ఏలూరు సిటీ, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో గడిచిన మూడు రోజులుగా చలి తీవ్రత పెరిగింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలి ఎక్కువగా ఉంది. వాతావరణ మార్పులు, ఇటీవల వచ్చిన వరుస తుఫాన్లు, వాయుగుండాలు, అల్పపీడనాల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని వాతావరణ శాఖ అంచనా వేసింది. సోమవారం రాత్రి ఏలూరులో 15 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదు కాగా, ఏజెన్సీలో 14 డిగ్రీలకు పడిపోయింది. పగటి ఉష్ణోగ్రతలు 27 నుంచి 29 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు నమోదయ్యాయి. ఈ కారణంగా జిల్లాలో సోమవారం మధ్యాహ్నం నుంచి చలి గాలుల తీవ్రత మొదలైంది. ఏజెన్సీ మండలాల్లో చలి తీవ్రత తట్టుకోలేక ప్రజలు రాత్రి వేళల్లో చలి మంటలు వేసుకుంటున్నారు. రాత్రి ప్రయాణాలు చాలా వరకు తగ్గించేశారు. అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటకు రావడం లేదు. ద్విచక్ర వాహనాలపై తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణించే వారు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. చలి తీవ్రత పెరుగుతున్న కొద్దీ రాత్రి సమయాల్లో ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల లో ప్రయాణీకుల సంఖ్య తగ్గుతోంది.

చలిగాలులు పెరిగేందుకు

గత ఏడాది ఇదే సమయంలో రాత్రి ఉష్ణోగ్రతలు 20 డిగ్రీలు నమోదు కాగా, ఇప్పుడు ఇప్పుడు 15 డిగ్రీలకు పడిపోవడంతో చలి తీవ్రత జిల్లాలో విపరీతంగా పెరిగింది. ఈ ఏడాది చలి గాలులు రావటం ఆలస్యమైంది.

చలిగాలుల తీవ్రతకు ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. జ్వరం, జలుబు, దగ్గు వంటి శ్వాసకోశ సంబంధ వ్యాధులు ఎక్కువగా సంక్రమిస్తున్నాయి. వీరితో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి.

బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా, దిత్వా తుఫాన్ల కారణంగా ఆకాశంలో మబ్బులు కమ్మడంతో చలి తీవ్రత అంతగా కనబడలేదు. పగటి / రాత్రి ఉష్ణోగ్రతలు ప్రస్తుతం సాధారణంకంటే తక్కువగా నమోదవుతున్నాయి. చలిగాలుల ప్రభావంతో తెల్లవారుజామున వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు నానా అవస్థలు పడుతున్నారు. ముమ్మరంగా వరి మాసూళ్ల కొనసాగుతోంది. తెల్లవారుజాము నుంచి వ్యవసాయ పనులకు వెళుతుంటారు. ఈ సమయంలో చలి గాలుల తీవ్రత ఎక్కువగా ఉండటంతో వారు చలిని తట్టుకునే ఉన్ని దుస్తులు వేయాల్సి వస్తోంది. ఏలూరు, భీమవరం, తణుకు, కొవ్వూరు, తాడేపల్లి గూడెం, పాలకొల్లు, నరసాపురం, ఆకివీడు, నిడదవోలు. జంగారెడ్డిగూడెం, చింతలపూడి, నూజి వీడు, కైకలూరులతోపాటు ఏజెన్సీ మండలాలైన పోలవరం, బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం, టి.నరసాపురం, జీలుగుమిల్లి, గోదావరి పరివాహక ప్రాంతాలైన కుక్కునూరు, వేలేరుపాడు మండలాలతోపాటు భీమడోలు, చింతలపూడి, తదితర మండలాల్లో చలి తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. ఉన్ని దుస్తులకు గిరాకీ పెరిగింది. ఊరూరా ఉన్ని దుస్తుల దుకాణాలు వెలిశాయి. అమ్మకాలు పెరిగాయి.



ఉష్ణోగ్రతలు

సెంటీగ్రేడ్‌లో - (పగలు/రాత్రి)

ఏలూరు	29/15
భీమవరం	29/15
నూజివీడు	29/15
జంగారెడ్డిగూడెం	29/14
చింతలపూడి	30/14
బుట్టాయిగూడెం	29/14
కైకలూరు	31/16
తణుకు	30/16
తాడేపల్లిగూడెం	30/15
కొవ్వూరు	30/15
నిడదవోలు	30/15
నరసాపురం	30/15
పాలకొల్లు	30/18
కైకలూరు	31/17


చలికి ముసుగు వేసుకుని బైక్‌పై వెళుతున్న దృశ్యం

ఈ జాగ్రత్తలు మర్చిపోవద్దు

పోలవరం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): చలి గాలులు పెరగడంతో ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

- దాహమున్నా లేకపోయినా రోజుకు 4 లీటర్ల నీళ్లు తాగాలి. ఆహారంలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉండాలి.
- స్నానానికి, తల స్నానానికి మరీ ఎక్కువ వేడి నీటిని వాడకూడదు.
- కృత్రిమ పరిమళాలు లేని మాయిశ్చరైజర్లు ఎంపిక చేసుకుని, చర్మం పొడిబారినప్పుడల్లా రాసుకోవాలి.
- సబ్బుతో ముఖం కడుక్కున్నాక చర్మం బిగుతుగా పట్టేసినట్లుగా ఉండకుండా మెత్తగా మృదువుగా ఉండాలి. ఎక్కువ క్షారగుణం కలిగిన సబ్బులు మంచివి.
- చలి కాలంలో ఎండలో అల్ట్రావైలెట్ ఎ రకం కిరణాలు ఎక్కువ కావడం వల్ల తప్పని సరిగా సన్ స్క్రీన్ లోషన్ వాడాలి. మాయిశ్చరైజర్ లేదా కొబ్బరి నూనె రాసుకున్న తర్వాతే ఈ లోషన్లు రాసుకోవడం ఉత్తమం.
- పెదవులు పొడి బారకుండా సహజ సిద్ధమైన నెయ్యి, మీగడ, వెన్న, కొబ్బరినూనె రాసుకోండి. కాళ్లకు చేతులకు కొబ్బరి నూనె రాసుకోవడం, కాళ్లకు, చేతులకు మెత్తని కాటన్ తొడుగులు ధరించడం మంచిది.
- శరీరాన్ని కప్పే విధంగా మందమైన నూలు బట్టలను రెండు, మూడు పొరలుగా ధరించాలి.
- చుండ్రు కోసం చర్మ వైద్యు లు సూచించిన షాంపూలు, సబ్బులు వాడడం మంచిది.
- వెచ్చదనం కోసం రూమ్ హీటర్లు, కుంపటి వంటివి వాడేవారు జాగ్రత్తలు తీసుకోవాలి. వేడికి మరీ దగ్గరగా ఉండడం వల్ల ఎటోపీ, కోల్డ్ అర్టికేరియా వంటి సమస్యలు ఎక్కువవుతాయి.

చలి మంటలు అంటుకుని బాలికకు గాయాలు

బుట్టాయగూడెం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): అంతర్వేదిగూడెంలో చలి మంటలు అంటుకుని గిరిజన బాలిక గాయాలపాలైంది. కొమరం పుల్లారావు, స్పందన దంపతులు కుమార్తె సన్వి ఇంటి సమీపంలో చలి మంట కాగుతోంది. ఆ సమయంలో తల రిబ్బన్‌కు నిప్పు అంటుకుని శరీర భాగం కొంత కాలిపోయింది. అక్కడనే ఉన్న వారు మంటలను ఆర్పివేయడంతో ప్రాణాలతో బయటపడింది. ఆమెను జంగారెడ్డిగూడెం ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. బాలిక రెండో తరగతి చదువుతోంది. విషయం తెలుసుకున్న కూటమి నేతలు జీఎస్ఎన్ నాయుడు, కొండేపాటి రామకృష్ణ ఆసుపత్రిలో పాపను పరామర్శించి చికిత్స కోసం ఐదు వేలు ఆర్థిక సాయం అందజేశారు. సన్విని ఆదుకోవాలని ఎమ్మెల్యే బాలరాజు దృష్టికి తీసుకువెళతామని నాయుడు తెలిపారు.

యువతులపై దాడి కేసులో ముగ్గురి అరెస్టు

ఏలూరు క్రైం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):అర్ధరాత్రి వేళ ఇద్దరు యువతులపై దాడి చేయడమే కాకుండా ఒక రౌడీషీటర్ ఒక యువతిపై అత్యాచారానికి పాల్పడిన సంఘటనపై ఏలూరు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి కఠిన చర్యలకు శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఒక యువతి ఏలూరులో ఉన్న తన స్నేహితురాలి వద్దకు వచ్చింది. తన స్నేహితురాలికి పరిచయం ఉన్న రౌడీషీటర్ కొత్తపేటకు చెందిన పులిగడ్డ జగదీష్‌బాబు, అతని స్నేహితుడు అదే ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ లావేటి భవానీ కుమార్‌లు ఈనెల 2వ తేదీ అర్ధరాత్రి వచ్చి ఆ యువతులపై దాడి చేశారు. ఎన్టీఆర్ జిల్లా నుంచి వచ్చిన యువతిని పులిగడ్డ జగదీష్‌బాబు ఆ యువతిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. మరికొంత సమయం తరువాత ఆ ఇద్దరితో పాటు అదే ప్రాంతానికి చెందిన ఆకేటి ధనుష్‌లు అక్కడకి వచ్చి ఆ యువతులను బెల్టుతో కొట్టి, బెదిరించి వెళ్లారు. ఈ సంఘటనపై ఏలూరు టూటౌన్ సీఐ కె అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ మధువెంకట రాజా కేసు నమోదు చేయగా ఏలూరు డీఎస్పీ డి శ్రావణ్‌కుమార్ కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ దాడులకు పాల్పడిన ముగ్గురిని సోమవారం అరెస్టు చేసి ఆ ముగ్గురిని ఏలూరు టూటౌన్ పోలీస్ స్టేషన్ నుంచి కోర్టుకు రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకువెళ్లారు.


నిందితుల్ని కోర్టుకు రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకువెళ్తున్న ఏలూరు టూటౌన్ పోలీసులు



ఆభరణాల దొంగ అరెస్టు

నిడమర్రు డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): గుణపర్రులో ఒక ఇంటిలో దొంగతనం కేసును ఛేదించినట్లు నిడమర్రు సి.ఐ. ఎస్.రజనీకుమార్ తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 6లక్షల రూపాయలు విలువైన బంగారం ఆభరణాలను స్వాధీనం చేసుకొన్నారు. సెప్టెంబరు 29వ తేదీన రాత్రి నిందితుడు కాకులపాటి పూర్ణ సుభాష్ సుమారు 48 గ్రాముల బంగారు ఆభరణాలను దొంగతనం చేయగా పోలీసులు ఆధునిక టెక్నాలజీ సహాయంతో నిందితుడిని అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపర్చారు. నిందితుడిని అరెస్టు చేసిన నిడమర్రు ఎస్ఐ ఎస్.రమేష్, సిబ్బందిని సీఐ అభినందించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మోటార్ సైక్లిస్టు మృతి

దెందులూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):ఆర్టీసీ బస్సు ఢీకొని వాహనదారుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలివి.. చాటపర్రుకు చెందిన అత్తిలి తేజ (24) గంగన్నగూడెంలోని కోకో కంపెనీలో పనిచేస్తున్నాడు. డ్యూటీ ముగించుకుని సోమవారం ఇంటికి బైక్‌పై ఏలూరు వైపు వస్తున్న తేజను వేగవరం సమీపంలో ఏలూరు నుంచి జంగారెడ్డిగూడెం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఘటనలో తేజ మృతి చెందాడు. ట్యాంక్‌లోని పెట్రోల్‌కు మంటలు చెలరేగగా, బైక్ కాలిపోయింది. దెందులూరు పోలీసులు కేసు నమోదు చేశారు.


వేగవరం వద్ద రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా.. దగ్ధమవుతున్న మోటార్ సైకిల్

యర్రమిల్లిపాడులో కారు దగ్ధం


కాలి బూడిదైన కారు

నిడమర్రు డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఉంగుటూరు మండల యర్రమిల్లిపాడు సమీపంలో ఆదివారం రాత్రి ఓ కారు దగ్ధమైంది. యర్రమిల్లిపాడు గ్రామానికి చెందిన తమ్మినేని రోహిత్ చౌదరి తన స్నేహితుడితో కలసి దేవరపల్లి నుంచి స్వగ్రామానికి కారులో బయలుదేర్దారు. మార్గమధ్యలో యర్రమిల్లిపాడు రోడ్డు వద్దకు వచ్చేసరికి కారు ఇంజన్‌లో నుంచి పొగలు రావడం గమనించి కారును ఓ పక్కకు ఆపి బానెట్ ఓపెన్ చేయగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకొన్న భీమడోలు ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు.

ట్రాక్టర్ ఢీకొని యువకుడి మృతి

ద్వారకాతిరుమల, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ బైక్‌ను ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన గుండుగొలనుకుంట వద్ద సోమవారం రాత్రి చోటు చేసుకు న్నది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కామవరపుకోట మండలం వడ్లపల్లికి చెందిన కంచర్ల తనూజ్‌కుమార్(27) స్థానిక పామాయిల్ కాటా వద్ద గెలలు లోడింగ్ పనులు చేస్తుంటాడు. అతనికింకా వివాహం కాలేదు. ఇదిలా ఉంటే తనూజ్‌కుమార్ సోమవారం తన సొంత పనిమీద ద్వారకాతిరుమలకు వచ్చి తిరుగుప్రయాణంలో గుండుగొలను కుంట వద్దకు వచ్చేసరిగా ఎదురుగా క్వారీ రాళ్లలోడుతో ఓ ట్రాక్టర్ ద్వారకాతిరుమల వైపు వెళ్తోంది. ఈక్రమంలో బైక్‌పై వెళ్తున్న యువకుడ్ని వేగంగా ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ద్వారకాతిరుమల పోలీసులు కేసునమోదు చేశారు.

కొత్తపేటలో చోరీ


సంఘటనా స్థలం వద్ద సీఐ అశోక్ కుమార్

ఏలూరు క్రైం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఏలూరు కొత్తపేట పప్పులవారి వీధికి చెందిన సింగవరపు కొండలరావు పూల వ్యాపారం చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయన తల్లి ఇటీవల మరణించడంతో ఆ ఇంటిని ఖాళీ చేసి ఏలూరులో ఉన్న అతని సోదరి ఇంటికి కుటుంబంతో సహా ఉంటున్నారు. ప్రతి రోజు వచ్చి ఇంటిని చూస్తున్నారు. సోమవారం ఉదయం కూడా వచ్చి చూసే సరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. ఆఇంట్లోని మూడు కాసుల బంగారపు వస్తువులు, 40 వేల రూపాయల నగదు అపహరణకు గురైనట్లుగా గుర్తించి టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో ఒకరికి ఐదేళ్ల జైలు శిక్ష

ఏలూరు క్రైం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఒక వృద్ధునిపై కారు డ్రైవర్ దాడి చేయడంతో తీవ్ర గాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కారు డ్రైవర్‌పై నేరం రుజువు కావడంతో అతనికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ ఏలూరులోని రెండవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి యు.ఇందిరా ప్రియదర్శిని సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. ఏలూరు చాణిక్యపురి కాలనీలో నివాసం ఉంటున్న డాక్టర్ గళ్ల రాజేశ్వరరావు వద్ద అతని సోదరుడు కృష్ణా జిల్లా గుడ్లవల్లేరుకు చెందిన గళ్లా నాంచారయ్య (81) పనిచేస్తున్నారు. ఆ ఇంట్లో అద్దెకు ఉండేవారికి డ్రైవర్‌గా ఏలూరు చాణిక్యపురికాలనీ 7వ రోడ్డుకు చెందిన బత్తిన బ్రహ్మయ్య అలియాస్ రాంబాబు (56) పనిచేస్తున్నాడు. 2017 నవంబర్ 24వ తేదీ రాత్రి బ్రహ్మయ్య కారువేసుకురాగా అక్కడే ఉన్న నాంచారయ్య కారును పక్కన పెట్టాలని సూచించడంతో గొడవపడి కొట్టాడు. గాయంతో నాంచారయ్య అక్కడే పడిపోయాడు. అదే రోజు రాత్రి హైదరాబాద్ నుంచి డాక్టర్ రాజేశ్వరరావు వచ్చి చూసేటప్పటికి నాంచారయ్య పడిపోయి ఉండడంతో అతనిని వెంటనే ఏలూరు ఆంధ్రాఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ 2017 నవంబర్ 27 రాత్రి మృతి చెందాడు. తన ఇంటి వద్ద ఏమి జరిగిందోనని డాక్టర్ రాజేశ్వరరావు సీసీ ఫుటేజిలను పరిశీలించగా కారు డ్రైవర్ బ్రహ్మయ్య కొట్టినట్లు, రక్తపు మరకలను తుడిచివేసినట్లుగా సీసీ ఫుటేజ్‌లో రికార్డు అయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేశారు. బ్రహ్మయ్యపై నేరం రుజువు కావడంతో జైలుశిక్ష పడింది.

ద్వారకాతిరుమలలో భక్తుడి కారు బోల్తా

ద్వారకాతిరుమల, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): బైక్‌ను తప్పించబోయి డివైడర్‌ను వేగంగా ఢీకొట్టిన ఓ భక్తుని కారు రోడ్డు మధ్యన బోల్తా కొట్టింది. నిత్యం రద్దీగా ఉండే ద్వారకాతిరుమల ప్రధాన రహదారిపై సోమవారం రాత్రి జరిగిన ఈరోడ్డు ప్రమాదంలో ఎవరికీ ఏ విధమైన గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. ఆకివీడుకు చెందిన ఓ భక్తుడు సోమవారం ద్వారకా తిరుమలకు వచ్చి మొక్కు బడులు తీర్చుకుని తిరుగు ప్రయాణమయ్యాడు. ఇక్కడ ఓ డిగ్రీ కళా శాల ఎదురుగా వచ్చేసరికి ఒక బైక్ అడ్డువచ్చింది. దీంతో దానిని తప్పించబోయిన కారు వేగంగా డివైడర్‌ను ఢీకొని ఎగిరి రోడ్డుపై పడి బోల్తా కొట్టింది. అయితే కారులో ఉన్న భక్తుడికి ఏవిధమైన గాయాలు కాలేదు. ప్రమాద సమయంలో రహ దారిపై ఏవిధమైన వాహనాల రద్దీ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



దత్తాత్రేయ స్వామికి మేయర్ దంపతుల పూజలు

ఏలూరుకార్పొరేషన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): స్థానిక దేవదాయ శాఖ ఆధ్వర్యంలోని పాతబస్టాండ్ సెంటర్‌లోని పాండురంగస్వామి ఆలయంలోని దత్తాత్రేయ స్వామికి ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దండిబోట్ల కనకసుందరశర్మ మేయర్ దంపతులచే అభిషేకాలు, అర్చనలు, హోమాలు జరిపించారు. దత్తాత్రేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించి 80 ఏళ్ల పూర్తయిన సందర్భంగా పూజలు నిర్వహించినట్టు ఈవో సి.హెచ్.చిననాగేశ్వరరావు తెలిపారు.

దెందులూరులో ధాన్యం కొనుగోళ్లు పరిశీలన

దెందులూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టరు అభిషేక్ గౌడ, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్‌లు దెందులూరు మండలం పోతునూరులో ధాన్యం కొనుగోళ్లను సోమవారం పరిశీలించారు. అక్కడి రైతులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులున్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దారు బత్తుల సుమతి, ఆర్.ఐ. వి.ఆదిత్య, బ్యాంకు అధ్యక్షులు బొడ్డేటి మోహన్‌బాబు, నున్న లక్ష్మణ్ పాల్గొన్నారు.

సకాలంలో డబ్బు జమైనా.. డ్రా చేసే వీల్లేదు!

» పెదపాడు పోస్టాఫీస్‌లో రైతులకు తప్పని తిప్పలు

పెదపాడు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ధాన్యం సొమ్ము 24 గంటల్లోగా ప్రభుత్వం వారి ఖాతాల్లో జమ చేస్తున్నా నగదు విత్‌డ్రా చేసుకునేందుకు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటికి సంబంధించి నగదు జమ, విత్‌డ్రాలు సులభతరంగా ఉంటాయనే ఉద్దేశంతో పలువురు రైతులు, ఆటోడ్రైవర్లు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన లబ్ధిదారులు అనేకమంది పెదపాడు పోస్టాఫీస్‌లో ఖాతాలు తెరిచారు. ఈ ఏడాది సార్వా సాగు నేపథ్యంలో నగదు పోస్టాఫీస్‌లో జమైంది. అయితే ఆ డబ్బులు విత్ డ్రా చేసుకునేందుకు రైతులు పెదపాడు పోస్టాఫీస్ చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఏమిటని ప్రశ్నిస్తే సిబ్బంది కొరత అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం సకాలంలో రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినా విత్‌డ్రాలు మాత్రం జరగడం లేదు. పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు తెలియజేశామని పెదపాడు పోస్ట్‌మాస్టర్ బలే స్వామి తెలిపారు.

రహదారుల విస్తరణకు ప్రాధాన్యం : ఎమ్మెల్యే చంటి



ఏలూరు టూటౌన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): రహదారుల విస్తర్ణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. తంగెళ్లమూడి నుంచి జంగారెడ్డిగూడెం రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే చంటి పరిశీలించారు. తంగెళ్లమూడి - జంగారెడ్డిగూడెం రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. దుకాణ యజమానులు వాహనాల పార్కింగ్ విషయంలో జాగ్రత్తలు వహించాలన్నారు. మున్సిపల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇసుకపల్లి తాతారావు, ఇడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ ఎం.పార్థసారథి, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, చోడే వెంకట రత్నం, కార్పొరేటర్ దేవర కొండ శ్రీనివాస్, వందనాల శ్రీనివాస్, రెడ్డి నాగరాజు, నెరుసు గంగరాజు, లంకల పల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పోలవరం కుడి కాల్వ నుంచి నీరందించాలి



జేసీతో మాట్లాడుతున్న చింతమనేని

ఏలూరు రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కృష్ణా కెనాల్ 6 నెలల పాటు మూసివేయడంతో పెదపాడు, ఏలూరు రూరల్ మండల ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి పోలవరం రైట్ మెయిన్ కెనాల్ నుంచి నీరందించే ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేయాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జేసీ అభిషేక్ గౌడను కలిసి వినతిపత్రం అందజేశారు. కృష్ణా కాలువ 12 కిలోమీటర్ల వద్ద యూటీ నిర్మాణం నిమిత్తం జనవరి ఒకటి నుంచి జూన్ నెల వరకు దాదాపు ఆరు నెలలు పాటు కృష్ణ కాలువను కట్టివేయనున్నారు. ఈ విషయమై నీటిపారుదల శాఖ అధికారులు సమావేశంలో తెలిసిందని, ఇలా జరగడం ద్వారా పెదపాడు ఏలూరు రూరల్ మండలం ప్రజల నీటి అవసరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రత్యామ్నా యంగా నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.

దళితులపై దాడులు అరికట్టాలంటూ ఆందోళన

ఏలూరు రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): దళితులపై అగ్రవర్ణాల దాడులు పెరిగిపోతున్నాయని ఎంఆర్‌పీఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారిని రాజకీయ పార్టీలు కాపాడుతున్నాయని ఏలూరు జిల్లా ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు కొత్తపల్లి మురళి మాదిగ ఆరోపించారు. కుక్కునూరులో దళిత మాదిగ యువకుడిపై దాడి చేశారని, నవంబర్ 28న పెదవేగి మండలం కల్వగుంటలో మెడికల్ షాపు నిర్వహిస్తున్న నడిపల్లికి చెందిన మాదిగ యువకుడిపై కత్తితో దాడి చేశారన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా ఇన్‌చార్జి కూచిపూడి సత్యం, బయ్యారపు రాజేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల సదస్సును జయప్రదం చేయండి

ఏలూరు కార్పొరేషన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):ఏలూరులో ఈ నెల 13న భూ సమస్యలపై నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయంలో ఈ సదస్సు విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికను రూపొందించారు. భూమిలేని పేద కుటుంబానికి హెక్టారు భూమి ఇవ్వాలని కోరుతూ ఈ నెల 13న రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సదస్సుకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నట్టు చెప్పారు.

డబ్బులిస్తారా?

(5వ పేజీ తరువాయి)

హెచ్ఎం పద్మజను ఆ వ్యక్తి బెదిరించి ఫోన్ పేకు డబ్బులు వేయించుకున్నాడు. ఇదే నేపథ్యంలో సోమవారం ఏలూరు, పెదపాడు, జీలుగుమిల్లి, తదితర ఎంఈవోలకు ఫోన్ చేసి మండలంలోని ప్రధానోపాధ్యాయుల ఫోన్ నంబర్లను అడగడంతో పాటు, పలువురు హెచ్ఎంలకు ఫోన్ చేసి మధ్యాహ్న భోజన పథకంలో అవకతవకలంటూ డబ్బులకు డిమాండ్ చేశాడు. ఫోన్ చేసిన వ్యక్తి సంభాషణలను అనుమానించిన పెదపాడు ఎంఈవో-2 ఎస్.నరసింహమూర్తి దీటుగానే బదులివ్వడంతో ఫోన్ స్విచ్చాఫ్ చేశాడు. ఆ వెంటనే విజయవాడలోని స్టేట్ ఫుడ్ కమిషన్ ఛైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసన్‌కు పెదపాడు ఎంఈవో ఫోన్‌చేసి అపరిచిత వ్యక్తి గురించి వివరాలు చెప్పడంతో తమ కార్యాలయంలో ఆ పేరుగల వ్యక్తిగాని, అధికారి గాని లేరని తేల్చి చెప్పడంతో వెంటనే మండలంలోని హెచ్ఎంల వాట్సాప్ గ్రూపులో ఫేక్ ఆఫీసర్ సమాచారాన్ని పోస్టు చేశారు. ఎవరూ డబ్బులివ్వవద్దని హెచ్చరించారు.

22ఏ భూముల.. కథ తేలేనా!

(5వ పేజీ తరువాయి)

తిరుగుతుండడంతో ప్రజాప్రతినిధులు చొరవ తీసుకున్నారు. ప్రజలు అనుభవిస్తున్న భూముల్లో డీసీసీబీ, ఇతర శాఖలు జప్తుచేసినవి ఉండటం చర్చనీయాంశమైంది.

ఒక్కరోజులో పరిష్కారం సాధ్యం కాదు : 22ఏ భూముల పరిష్కారం ఒక్క రోజు గ్రీవెన్స్ నిర్వహణతో రాదని అధికారులు ఒక్క నిర్ణయం వచ్చినట్టు సమాచారం. ప్రైవేట్ భూములను కబ్జా చేసిన వారు ఈ గ్రీవెన్స్‌కు ఎంత మంది వస్తారో? అంచనాకు రాలేకపోతున్నారు. మరోవైపు దీనికి పరిష్కారం మార్గం ఏ విధంగా ఉంటుందో తెలియని పరిస్థితి. అయినా దరఖాస్తుల పరిష్కారానికి యంత్రాంగం ఒక అడుగు ముందుకేయడంతో 22ఏ నిషేధిత భూముల్లో చేర్చడంతో వాస్తవంగా ఇబ్బంది పడుతున్న వారికి కొంత ఊరట లభిస్తుందని భావిస్తున్నారు.

మహర్దశ

(5వ పేజీ తరువాయి)

అప్‌గ్రేడేషన్ అయ్యాయి. ఆ తర్వాత ఏలూరు నియోజకవర్గం నిలిచింది. చింతలపూడి నియోజకవర్గంలో మొత్తం 38 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేశారు. జంగారెడ్డిగూడెం, కామ వరపుకోటలో కలిపి 11, చింతలపూడి, లింగపాలెంలో 27 అప్‌గ్రేడేషన్ చేశారు. ఏలూరు నియోజకవర్గంలో ఆరు కేంద్రా లను అప్‌గ్రేడ్ చేశారు. చొదిమెళ్ల, సత్రం పాడు, శనివారపుపేటశివారు గవవరంలో, పోణంగి రోడ్డులోని వైఎస్ఆర్ కాలనీ వివిధ చోట్ల మూడు కేంద్రాలను అప్‌గ్రేడ్ చేశారు. ఇంకా ఈ నియోజకవర్గంలో సుందరయ్య కాలనీ, శ్రీరామ్‌నగర్, సుంకరి వారితోట కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

క్రమబద్ధకం..!

(5వ పేజీ తరువాయి)

యజమానులను అనుభవం లేని బిల్డింగ్ ప్లాన్‌లు ఇచ్చే ఇంజనీర్లు కొంత మోసం చేశారు. రూ.లక్షల్లో ఫైన్‌లు వేస్తామని చెబుతూనే వారిని కాపాడినట్లు నటించి లక్షల రూపాయలు కాజేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. లక్షలు పోగొట్టుకున్నా భవన యజమానులపై నేటికీ కోర్టులో కేసులు మామూలే. భవన యజమానుల వద్ద ఎంతో కొంత నగదు తీసుకున్న తర్వాత ఆ అధికారులు ఉన్నంత కాలం ఎలాంటి ఇబ్బందులు రాలేదు. వారు బదిలీపై వేరే చోటికి వెళితే.. కొత్తగా వచ్చిన అధికారులతో భవన యజమానులకు మళ్లీ షరా 'మామూలే'!. ఇప్పటికైనా ప్రజలు నిబంధనలు మీరి ఇళ్ళు, భవనాలు నిర్మించిన వారంతా గడువులోగా బీపీఎస్‌కు దరఖాస్తు చేసుకును క్రమబద్ధీకరిం చుకోవడం మేలు. లేకుంటే అధికారులు మారి నప్పుడల్లా ఇబ్బందులు తప్పవు. ఒకవేళ దరఖాస్తు చేయని భవనాలను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కూల్చి వేసే ప్రమాదం వుంది.

పల్లెలకు వెలుగులు

● త్రీఫేజ్ విద్యుత్ సరఫరా ● ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం ● సాంకేతిక సమస్యలకు ఇక చెక్



గుడివాకలంక సబ్‌స్టేషన్‌లో చేస్తున్న పనులు

ఏలూరు రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వెతలు తీరనున్నాయి.ఇప్పటి వరకు సింగిల్ ఫేజ్ సరఫరా ద్వారా గృహావసరాలు తీరేవి.. సరఫరా ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలిసేది కాదు. వ్యవసాయ రంగానికి మాత్రమే త్రీఫేజ్ సరఫరా ఉండేది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రీవాం ఫెడ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్డీఎస్ఎస్)తో పల్లెల్లో ఇక నుంచి త్రీఫేజ్ విద్యుత్ సరఫరాతో సమస్యలు తీరనున్నాయి.ఆర్డీఎస్ఎస్ పథకంలో లోవోల్టేజ్ సమస్యతో పాటు, వ్యాపార సంస్థలకు ఖర్చులతో పాటు సమస్యలకు తెరపడనుంది. ఏలూరు రూరల్ మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు చాటపర్రు, గుడివాకలంక సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా జరుగుతోంది. వీటి పరిధిలో ఆర్‌డీఎస్ఎస్ విద్యుత్ లైన్లు ఏర్పాటు ముమ్మరంగా సాగుతోంది. బ్రేకర్ కనెక్షన్లు ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. పనులు పూర్తయితే పల్లెలకు కూడా నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర విద్యుత్ సరఫరా అందించడానికి కేంద్ర ప్రభుత్వం ఆర్డీఎస్ఎస్ పథకాన్ని అమల్లోకి తెచ్చింది. వ్యవసాయంతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమయ్యే విద్యుత్‌ను అందించి ఉత్పత్తులు పెంచడానికి ఈ పథకం తోడ్పాటునందిస్తోంది. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే లక్ష్యం. ఇలాంటి ఉన్నతమైన లక్ష్యంతో చేపట్టిన ఆర్డీఎస్ఎస్ పథకం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా వ్యవస్థను బలోపేతం చేయడం, 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడం ప్రధానం.. గత ప్రభుత్వంలో గ్రామాలకు సైతం 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలనే సంకల్పంతో కొత్త ఫీడర్ల ఏర్పాటుకు చేసే ఖర్చులో కేంద్రం 70 శాతం గ్రాంట్‌గా ఇచ్చింది. ఆ నిధులు కూడా గత వైసీపీ ప్రభుత్వం సక్రమంగా వినియోగించుకోలేకపోయింది. గ్రామాలకు నిరంతరాయంగా కరెంటు ఇవ్వాలని పునరుద్ధరించిన పంపిణీ రంగ పథకం(ఆర్‌డీఎస్ఎస్) కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పనులు మొదలయ్యాయి. గ్రామాలకు అంతరాయంగా 24 గంటలు త్రీఫేజ్ కరెంటు సరఫరా కానుంది.

స్క్రబ్ టైఫస్ లక్షణాలపై అవగాహన

ఏలూరు అర్బన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): తీవ్రమైన జ్వరం, తలనొప్పి, వణుకు, దద్దుర్లు వంటి లక్షణాలుంటే అశ్రద్ధచేయకుండా వైద్యులను సంప్రదించాలని స్థానిక ఏఎస్ కాలనీ అర్బన్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవ్య సూచించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధిపై సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలు, గర్భిణులు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలన్నారు.అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ గోవిందరావు మాట్లాడుతూ పెంపుడు జంతువులను తాకితే చేతులు, కాళ్లను కడుక్కోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. గజవల్లివారిచెర్వు యూపీ హెచ్‌సీ వైద్యాధికారి బాలకృష్ణ, హైమావతి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కార్యాలయంలో వసతిగృహం

బుట్టాయగూడెం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి):బుట్టాయగూడెంలోని ఎస్టీ బాలుర కళాశాల వసతిగృహాన్ని కృష్ణాపురం సమీపంలో ఉన్న కె.ఆర్.పురం ఐటీడీఏ డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయంలోకి మార్పు చేశారు. ప్రస్తుతం డీఈ కార్యాలయం ఖాళీగా ఉండటంతో తాత్కాలికంగా వసతిగృహాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇటీవల కె.బొత్తప్పగూడెంలో పాత ఐటీడీ భవనంలోకి మార్చాలని అధికారులు చర్యలు తీసుకోవడంతో విద్యార్థి సంఘాలు వ్యతిరేకించాయి. ఏడు కిలో మీటర్లు దూరంలో ఉండటమే కాకుండా ఎటువంటి రవాణా సౌకర్యంలేని చోటుకు ఎలా మారుస్తారని విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు. దీంతో దిగివచ్చిన ఐటీడీఏ అధికార్లు డిగ్రీ కాలేజి పక్కనే ఉన్న డివిజనల్ ఇంజనీరింగ్ కార్యాలయంలోకి మార్చారు. ప్రస్తుతం వసతి గృహంలో 86 మంది విద్యార్థులున్నారు. నూతన భవనం నిర్మించే వరకు వసతి గృహం ఇక్కడనే నడుస్తుందని అధికారులు తెలిపారు.

రేపు క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం

నిడమర్రు,డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ గణపవరం ఆధ్వర్యంలో బుధవారం గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్లంకి నరేష్‌కుమార్ తెలిపారు. సోమవారం నిడమర్రు మండలం బువ్వనపల్లిలో హీరో షోరూం ఆఫీసులో విలేకరులతో నరేష్ మాట్లాడుతూ గణపవరం పరిసర ప్రాంతాల్లో తొలిసారిగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హస్పటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు కిలారి రవిబాబు, కె.సత్యనారాయణమూర్తి, శింగంశెట్టి బాలు, ఎం.నారాయణ, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న డ్వాక్రా మహిళలు

డ్వాక్రా ఏపీఎంపై చర్యలు తీసుకోండి

పోలవరం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): డ్వాక్రా మహిళల పట్ల వెలుగు కార్యాలయ ఏపీఎం దురుసుగా ప్రవర్తించారని మహిళలను కించపరిచేలా వ్యవహరించారని సోమవారం తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు బి.సాయిరాజుకు డ్వాక్రా మహిళలు ఫిర్యాదు చేశారు. పోలవరం పంచాయతీ బీసీ కాలనీ మహబూబ్ సుబాని స్వయం సహాయక సంఘం సభ్యులు స్త్రీనిధి సొమ్ముల మంజూరు కోసం ఏపీఎం సంతకం కోసం వెలుగు కార్యాలయానికి వెళితే, గంటల తరబడి జాప్యం చేసి తమను అవమానపరిచారని ఏపీఎంపై చర్యలు తీసుకోవాలని డ్వాక్రా మహిళలు తహసీల్దారుని కోరారు.

ఆలయ చైర్మన్ పుట్టినరోజు వేడుక

ద్వారకాతిరుమల, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): శ్రీవారి దేవస్థానం చైర్మన్ రాజా ఎస్వీ సుధాకరరావు జన్మదిన వేడుకలు ఉమ్మడి కృష్ణా జిల్లా మైలవరంలోని చైర్మన్ స్వగృహంలో సోమవారం ఘనంగా జరిగాయి.ఆలయ ఈవో ఎన్వీ సత్యనారాయణ మూర్తి, సిబ్బంది అక్కడకు వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలోని నిరుపేదలకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నిడమర్రు డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): వివిధ కారణాలతో వైద్యం చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్న పేదల జీవితాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక ఆశాకిరణమని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ నిర్వహించారు. సుమారు 72 మందికి సుమారు 40 లక్షల రూపాయల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ మండల అధ్యక్షులు, పార్టీ గ్రామాధ్యక్షులు పాల్గొన్నారు.

శ్రీధర్ ఎంపిక పట్ల హర్షం

నిడమర్రు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న సి.హెచ్.శ్రీధర్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికవ్వడం అభినందనీయమని యూటీఎఫ్ ఉంగుటూరు మండల ప్రధాన కార్యదర్శి డి.జోగినాయుడు పాల్గొన్నారు. సోమవారం దెందులూరులో జరిగిన ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులుగా సి.హెచ్.శ్రీధర్ ఎన్నికవ్వడం పట్ల యూటీఎఫ్ మండల శాఖ అభినందనలు తెలిపింది. మండలాధ్యక్షులు శీతాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జోగినాయుడు, వనుములు రాంబాబు, అల్లు శ్రీనివాస్, పిరిడి ప్రసాద్, పుప్పాల నరసింహరావు పాల్గొన్నారు.

నంబూరి రాంబాబుకు అభినందనలు

ఏలూరు రూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నంబూరి రాంబాబు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా నాల్గవ సారి ఏకగ్రీవమవడం పట్ల ఏలూరు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కేపీఎస్ మణి, ఎల్.కనక దుర్గ, మండల శాఖ ఎస్.కె.పూరాఖాన్, టి.ఆశయ, పి.సరేష్‌బాబు, కె.ఆర్.ఆర్.స్వామి, నాగేశ్వరరావు, బాల భాస్కర్ రవికాంత్, ధనుంజయరావు, గంగరాజు, బి ప్రభాకర్‌రావు రాంబాబుకు అభినందనలు తెలిపారు.

డీవైఎఫ్ఐ కార్యవర్గం ఎన్నిక

ఏలూరుకార్పొరేషన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): స్థానిక సీపీఎం కార్యాలయంలో సోమవారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య కమిటీని ఎంపిక చేసినట్టు నగర ఉపాధ్యక్షులు ఎల్.రాజేష్ తెలిపారు. ఈ మేరకు డీవైఎఫ్ఐ ఏలూరు నగర అధ్యక్షులుగా ఎ.శరత్‌చంద్ర, నగర కార్యదర్శిగా పి.శివశంకర్‌లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారన్నారు. నగర ఉపాధ్యక్షులుగా ఎల్.రాజేష్, జి.శివ, బి.లోకేంద్ర, సహాయ కార్యదర్శులుగా మనోజ్, ఎ.బన్నీలు ఎన్నికయ్యారన్నారు. నగర కమిటీ సభ్యులుగా టి.పవన్‌కళ్యాణ్, టి.దుర్గాప్రసాద్, ఎం.హరితేజ, డి.దిలీప్, ఎ.అనీల్ చందు, ఎస్.చిన్న, ఎం.లీలాశివకృష్ణలను ఎన్నుకున్నారు.

సొసైటీ ఉద్యోగుల సమస్యలపై ధర్నా

కొయ్యలగూడెం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సహకార ఉద్యోగులు ధర్నా చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక డీసీసీబీ బ్రాంచ్ కార్యాలయం వద్ద సహకార ఉద్యో గులు ధర్నాలో పాల్గొన్నారు. యూనియన్ అధ్యక్షుడు కేవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులకు వయోపరిమితి 62 సంవత్సరాలు పెంచాలన్నారు. మండలంలోని అన్ని సహకార సంఘాల సీఈఓలు, ఉద్యోగులు సీపీఎం కార్యదర్శి ఎస్.రాంబాబు పాల్గొన్నారు.

● కామవరపుకోట: మండలంలోని పలు గ్రామాల్లోని సహకార సంఘాల ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సొసైటీలు మూసివేసి సోమవారం ఆందోళన బాట పట్టారు. కామవరపుకోటలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు బ్రాంచ్ కార్యాలయం వద్ద సహకార ఉద్యోగులు ధర్నా నిర్వహించి అనంతరం మేనేజర్ బి.నాగేంద్ర బాబుకు వినతిపత్రం అందజేశారు.

● భీమడోలు: వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరి ష్కరించాలంటూ భీమడోలు బ్రాంచ్ కార్యాలయం ముందు సహకార సంఘ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఏపి రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గుణ్ణంపల్లి, గుండుగొలను, సీతంపేట, పూళ్ళ, భీమడోలు సొసైటీ ఉద్యోగులు ఈ నిరసనలో పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులు

13న మెగా లోక్ అదాలత్

చింతలపూడి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కేసుల పరిష్కారానికి ఈ నెల 13న జరిగే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి సి.హెచ్.మధుబాబు సూచించారు. సోమవారం కోర్టు ఆవరణలో న్యాయవాదులతో మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని, రాజీ చేసుకోదగ్గ సివిల్ కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్, బీఎస్ఎన్ఎల్ రికవరీ, కుటుంబ తగాదాలు, మనోవర్తి, ప్రాంసరీ నోట్లు వంటి కేసులు పరిష్కారం చేసుకోవచ్చన్నారు. రాజీ చేసుకునే వారు ప్రతి రోజూ ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ నిర్వహిస్తున్నామని, కేసులు రాజీ చేసుకోవడం ద్వారా విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మాణిక్యాలరావు పాల్గొన్నారు.

వేలేరుపాడులో నేడు ఎమ్మెల్యే జనవాణి

వేలేరుపాడు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 10గంటల నుంచి జనవాణి కార్యక్రమం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిర్వహించనున్నారని జనసేన పార్టీ మండలాధ్యక్షులు గణేశుల ఆదినారాయణ తెలిపారు. ప్రజావాణిలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. సమస్యలపై అర్జీలు ఇచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్సులు కూడా జత చేయాలని దాంతో పాటు తమ ఫోన్ నెంబర్ కూడా ఇవ్వాలని తెలిపారు. ఉదయం 9గంటలకు రెడ్డిగూడెం క్రాస్ రోడ్డు వద్ద మండలంలోని పలు రోడ్ల నిర్మాణానికి సంబంధించి చేపట్టబోయే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బలరాజు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులకు శిక్షణ

జీలుగుమిల్లి, నవంబరు 12(ఆంధ్రజ్యోతి): గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయని టీడీపీ మండలాధ్యక్షులు సుంకవల్లి సాయి చెప్పారు. మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో నాయకులు మండల అధ్యక్ష కార్యదర్శుల శిక్షణ తరగతులు జరిగాయి. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పేదలకు అందేలా చర్యలు తీసుకునేందుకు ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయన్నారు. పలు సమస్యల్ని పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లామన్నారు. పార్టీ మండల కార్యదర్శి ఎ.ప్రసాద్ ఉన్నారు.



జాతర ప్రాంతం పరిశీలిస్తున్న స్వామీజీలు


పవరుపేట జాతర ప్రాంతం పరిశీలన

ఏలూరుకార్పొరేషన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): స్థానిక పవరుపేటలోని జాతర నిర్వహించే వినాయకగుడి ప్రాంతాన్ని సోమవారం చిత్తూరు జిల్లా ఏర్పేడుకు చెందిన శ్రీ వ్యాసాశ్రమం జిల్లా పీఠాధిపతులు పరిపూర్ణానందగిరి స్వామి, ఉత్తరాధికారి అసంగానంద స్వామిజీలు సోమవారం సందర్శించారు. ఆ ప్రాంతంలో జాతర కోసం ఏర్పాటు చేసిన మేడలను పరిశీలించారు. కమిటీకి తగు సలహాలు, సూచనలిచ్చారు. స్వామిజీకి తొలుత జాతర కొలుపుల కమిటీ అధ్యక్షులు మామిళ్ళపల్లి పార్థసారథి, కె.వి.సత్యనారాయణ, జవ్వాజి విఠల్, ఘంటా బాబ్జీ, జి.వీరాస్వామి, సామంతుల చంద్రశేఖర్ బృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నూలు రామకృష్ణ, బొద్దు శ్రీను, బెల్లంకొండ మురళీ, మజ్జి సూర్యకాంతారావు, గణేష్, వీరాస్వామిలు పాల్గొన్నారు.

సీలింగ్ భూములను పేదలకు పంచాలి

కొయ్యలగూడెం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): జంగారెడ్డి గూడెం డివిజన్‌లో ఉన్న సీలింగ్ భూ ములను పేదలకు పంచాలని సీపీఐ ఎంఎల్ రెడ్‌స్టార్ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నకూటి వెంకటేశ్వరరావు కోరారు. కొయ్యలగూడెంలో జరిగిన నవ్యాంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా సమావేశంలో ఈ మేరకు ఆయన మాట్లాడారు.

వారంలోగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు : చింతమనేని



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతమనేని

దెందులూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): సమాజ అభ్యున్నతిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని అర్హులైన దెందులూరు నియోజకవర్గ జర్నలిస్టులకు వారం రోజుల్లో ఉచితంగా ఇంటి స్థలం అందిస్తానని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. సోమవారం పెదవేగిలోని తాతా వారి నివాసంలో జరిగిన ఏపీ యూనియాన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు నియోజకవర్గ స్థాయి సమావేశం నూతన కమిటీ ఎంపిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని జర్నలిస్టుల సంక్షేమానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. దెందులూరు నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపికైన అధ్యక్షుడు తాతా సూరిబాబు, కార్యదర్శిగా పొలిమెట్ల క్రాంతి భూషణం, ఉపాధ్యక్షుడిగా బొంతాడ శ్రీనివాస్, జక్కుల సత్యవేదం, కోశాధికారిగా పేరం దుర్గారావు, గౌరవాధ్యక్షులు కొత్తపల్లి వంశీకుమార్, కార్యవర్గ సభ్యులుగా సున్నా సుధీర్, నాలుగు మండలాల కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన కమిటీని చింతమనేని ప్రభాకర్ అభినందించారు. నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు కిషోర్, జర్నలిస్టు రాష్ట్ర నాయకులు, కాగిత మాణిక్యాలరావు, జీవీఎస్ఎన్ రాజు, పూర్వ అధ్యక్షులు రఘురామ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సంజయ్, ఊర్ల శ్రీనివాస్, విజయ్, సీనియార్ జర్నలిస్టు భరత్‌తో పాటు బ్యాంక్ అధ్యక్షులు తాతా సత్యనారాయణ, బొప్పన సుధాకర్, సర్పంచ్ శ్రీరామూర్తి అభినందించారు.

శాస్త్రోక్తంగా సీతారాముల కల్యాణం



కామవరపుకోట, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): చిన భద్రాద్రిగా పేరొందిన కామవరపుకోట మండలం తూర్పుయడవల్లిలోని సీతారామచంద్ర స్వామి ఆలయం వద్ద సోమవారం పునర్వసు నక్షత్రం నేపథ్యంలో సీతారాముల కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు అహళంబి శేషాచార్యులు బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తొలుత మూల విరాట్‌లకు పంచామృతాభిషేకం జరిపి అనంతరం విశేష అలంకరణ నిర్వహించి ప్రత్యేక హారతులిచ్చి భక్తులకు దర్శనమివ్వగా దివంగత మాజీ మంత్రి కోటగిరి విద్యాధరరావు సతీమణి విజయ పాల్గొని స్వామికి పూజలు నిర్వహించారు.

డిప్యూటీ ఎంపీడీవోగా ఉమ

బుట్టాయగూడెం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): బుట్టాయగూడెం మండలంలో సచివాలయం డిప్యూటీ ఎంపీడీవోగా టి.ఉమ నియామకమయ్యారు. సచివాలయాల పర్యవేక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా డిప్యూటీ ఎంపీడీవోలను ఏర్పాటు చేయగా బుట్టాయగూడెం మండలానికి ఉమను నియమించారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు డీఎల్‌పీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉమ పదోన్నతిపై బుట్టాయగూడెం వచ్చారు.

సీనియర్ టీచర్లకు సత్కారం

ఏలూరు అర్బన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తిలో 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఐదుగురు టీచర్లకు సోమవారం స్థానిక పవర్ పేట మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో స్కూలు హెచ్ఎం సత్యనారాయణ జ్ఞాపికలు బహూకరించి సత్కరించారు. సన్మానం అందుకున్న ఉపాధ్యాయుల్లో పి.మెర్సీరోజా, కె.సునీతకుమారి, కె.రామయ్య, ఇ.శివశంకరరావు, ఏవీవీ సత్యనారాయణ ఉన్నారు. బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయ పునర్నిర్మాణానికి రూ.2 కోట్లు

ఏలూరుటూటౌన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): అగ్రహారంలో చారిత్రాత్మక దేవాలయంగా విరాజిల్లుతున్న శ్రీనగరేశ్వర, కన్యకా పరమేశ్వరి ఆలయ పునర్నిర్మాణానికి సీఎం చంద్రబాబు రూ.2 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే చంటి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే చంటి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ పునఃనిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఆలయ ఈవో నాగబాబు, ఎండోమెంట్ ఈవో కుమార్, తోత శ్రీనివాస్, ఇడా ఛైర్మన్ శివ ప్రసాద్, ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

చదరంగం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

టి.నర్సాపురం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయి చదరంగం పోటీల్లో మక్కినవారిగూడెం హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచి పథకాలు సాధించినట్టు హెచ్ఎం ఎల్.వెంకటేశ్వరరావు తెలిపారు. జంగారెడ్డిగూడెం మమత హాస్పిటల్ సహకారంతో పట్టణంలోని ఇండియన్ డిజిటన్ స్కూల్లో ఆదివారం నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లా స్థాయిలో డి.ఉత్తేజ్ ద్వితీయస్థానం, కె.వెంకట సాయికృష్ణ తృతీయ స్థానం సాధించగా వై.అనసూర్యతేజ నాల్గవ స్థానం, పి.భార్గవతేజ ఐదవ స్థానం సాధించినట్టు తెలిపారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు టోర్నమెంట్ నిర్వాహకులు మెడల్, ప్రశంసాపత్రం, నగదు బహుమతులు అందించినట్టు హెచ్ఎం తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు జి.రమేశ్‌ను పలువురు అభినందించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

బాల్య వివాహ వ్యతిరేక ర్యాలీ

ఏలూరురూరల్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఏలూరు నగరంలోని ఈదర సుబ్బమ్మ దేవి నగర బాలికోన్నత పాఠశాల చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్(క్రాఫ్) చైల్డ్ మ్యారేజ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆర్.వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.కుటుంబరావు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆర్.వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాని బాల్య వివాహ రహిత జిల్లాగా చేయడమే లక్ష్యమన్నారు.పాఠశాల సిబ్బంది జి.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

నారాయణ స్వామి వర్ధంతి సభను జయప్రదం చేయండి

బుట్టాయగూడెం, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): విప్లవ యోధుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు మాదాల నారాయణస్వామి 12వ వర్ధంతి సభ మంగళవారం గుంటూరులో నిర్వహిస్తున్నట్టు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ మేరకు సోమ వారం బుట్టాయగూడెం రామనర్సయ్య భవనంలో సభకు సంబంధించిన గోడ ప్రతులను విడుదల చేశారు. నాయకులు కె.వి.రమణ, పి.నాగేశ్వరరావు, ఈ.భూషణం, బి.వినోద్, కరకాల ప్రసాద్ పాల్గొన్నారు.

ఆదివాసీ గ్రామాలను పోలవరం జిల్లాలో కలపాలి

కుక్కునూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): పోలవరం జిల్లాలో పోలవరంలోని ఆదివాసీ గ్రామాలు చేర్చాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వై.నాగేంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మాధవరం సచివాలయం ముందు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.సీపీఎం మండల కార్యదర్శి వై.సాయికిరణ్, బాబు, నాగరాజు, బాలరాజు పాల్గొన్నారు.

పోలవరంలో వృద్ధాశ్రమం ఏర్పాటు

చాట్రాయి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఆశ్రయం లేని వృద్ధులు, అనాథ పిల్లలు, మానసికంగా బాధపడుతున్న వారు, నిర్లక్ష్యానికి గురైన వ్యక్తుల కోసం మండలంలోని పోలవరంలో నారాయణ సేవాశ్రమం ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. వీరికి వసతి సౌకర్యాలతో పాటు వైద్య సేవలు, దుస్తులు అందిస్తామని, ఇటువంటి వారిని ఎవరైనా గమనిస్తే ఫోన్ నంబర్లు 95021 74679, 76720 03526, 94923 49237 కు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తాం : ఏఈ

కలిదిండి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): కలిదిండి జడ్పీహైస్కూల్ వద్ద ఉన్న రాష్ట్ర రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆర్అండ్‌బీ ఏఈ అరవింద్ తెలిపారు. వాహనాలు రయ్.. రయ్.. శీర్షికన సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. స్పీడ్‌బ్రేకర్లు నిర్మాణం పూర్తయ్యే వరకు వాహనాలు తక్కువ వేగంతో వెళ్లాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నిల్వల్లో వ్యత్యాసం.. ఎరువుల అమ్మకాలు నిలుపుదల



చాట్రాయి, డిసెంబరు 8(అంధ్రజ్యోతి): మండలంలోని మర్లపాలెం, సోమవరం గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను సోమవారం వ్యవసాయశాఖ ఏడీఏ జి. వెంకట మణి(మండవల్లి), చాట్రాయి ఏవో బి. శివశంకర్ తనిఖీ చేశారు. రెండు షాపుల తనిఖీలలో ఎరువుల నిల్వల్లో వ్యత్యాసం ఉండటంతో రూ. 8.75 లక్షలు విలువగల ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేసినట్లు అధికారులు చెప్పారు. డీలర్లు స్టాక్ బోర్డులలో నిల్వలు రాయాలని, అలాగే విక్రయించిన ప్రతి బస్తాకి బిల్లు ఇవ్వాలన్నారు. ఎంఆర్‌పీ ధరకు మించి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

శ్రమదానంతో ముళ్లకంప తొలగింపు



మండవల్లి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండవల్లి మండలం సింగన పూడి పంచాయతీ పరిధిలో సింగనపూడి-మండవల్లి ప్రధాన రహదారికిరు వైపులా పెరిగిన ముళ్లకంపతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటిని తొలగించమని ఎన్నిసార్లు పంచాయతీ అధికారులకు విన్నవించినా స్పందించకపోవడంతో గ్రామం లోని యువకులు లక్ష్మీరెడ్డి, గోపిశెట్టి రవి ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి బాచి, గొండాబత్తుల కామేశ్వరరావు, కిషోర్, భాస్కరరావు, బాలకృష్ణ తదితరులు కలిసి సోమవారం శ్రమదానం చేసి కంప తొలగించి సింగనపూడి గ్రామస్థులు ఆదర్శంగా నిలిచారు.

కల్వర్టు మరమ్మతులకు మంత్రి ఆర్థిక సాయం



చాట్రాయి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): చనుబండలో బీసీ కాలనీలో కల్వర్టు తూరలు పగిలి, నడవటానికి కూడా దారి లేక, నివాస ప్రాంతంలో మురుగునీరు నిలిచి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానికులు శనివారం గ్రామంలో పర్యటించిన మంత్రి పార్థసారథికి వివరించారు. సమస్య పరిష్కరించాలన్న మంత్రి ఆదేశంతో సోమవారం ఎక్సకవేటర్‌తో శిథిలమైన తూరలు తొలగించి కొత్త తూరలు వేయించి సమస్య పరిష్కరించారు. 48 గంటల్లో తమ సమస్య పరిష్కరించటంతో కాలనీ వాసులు మంత్రి సారథికి కృతజ్ఞతలు తెలిపారు. పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు రాము, మారేశ్వరరావు, సురేష్, పరసా శ్రీను, కందుల కృష్ణ తదితరులు పనులను పర్యవేక్షించారు.

పంచాయతీ చెరువు సర్వేకు ఏడాదిగా జాప్యం



ఏలూరులో జేసీకి ఫిర్యాదుచేస్తున్న సర్పంచ్ సత్యనారాయణ

ముదినేపల్లి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి మండలం చినకామనపూడి పంచాయతీ ఊరచెరువు, మందబయలు స్థలం సర్వే చేయించి సరిహద్దులు నిర్ణయించాలని ఏడాదిగా తాము చేస్తున్న ప్రయత్నాలకు అధికార వర్గాల నుంచి సహకారం అందడం లేదని ఆ గ్రామ పంచాయతీ పాలక వర్గం జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం ఫిర్యాదు చేసింది. ఈ మేరకు జేసీ అభిషేక్ గౌడ్‌కు ఆ గ్రామ సర్పంచ్ చిట్టూరి వీర వెంకట సత్యనాంచారయ్య, ఉప సర్పంచ్ శ్రీలక్ష్మి, సభ్యులు వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారని సర్పంచ్ సత్యనారాయణ తెలిపారు.

అక్రమంగా చెరువులు తవ్వితే కఠిన చర్యలు

కలిదిండి, డిసెంబరు 8(అంధ్రజ్యోతి): గ్రామాల్లో రహదారులను ఆక్రమించి ఆక్వాచెరువులు తవ్వితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రామకృష్ణ హెచ్చరించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై మూడు అర్జీలు వచ్చాయన్నారు. వీటి పరిష్కారానికి గ్రామసభలు ఏర్పాటు చేస్తామన్నారు. రహదారి పక్కన ఉన్న ఆక్వాచెరువుల యాజమానులు ఊటబోదిని ఏర్పాటు చేసిన తరువాతే ఆక్వా చెరువుల తవ్వకాలను చేపట్టాలన్నారు.



ప్రమోషన్ పత్రాలను అందజేస్తున్న సీడీపీవో దీప్తి

అంగన్వాడీ వర్కర్లకు ప్రమోషన్

కైకలూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): 9 మంది మినీ అంగన్వాడీ వర్కర్లకు మెయిన్ వర్కర్లుగా ప్రమోషన్ ఇచ్చినట్లుగా సీడీపీవో దీప్తి తెలిపారు. సోమవారం కైకలూరులోని ఐసీడీసీ కార్యాలయం వద్ద వారికి పదోన్నతుల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా దీప్తి మాట్లాడుతూ పదోన్నతి పొందిన అంగన్వాడీ కార్యకర్తలు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ 42 రోజుల పాటు సీఐటీయూ ఆధ్వర్యంలో చేసిన పోరాట ఫలితంగా ప్రమోషన్లు అందజేశారన్నారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు చెల్లమ్మ, మీనాకుమారి, అబుదా బేగం, విజయలక్ష్మి, పద్మ తదితరులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

స్టడీ మెటీరియల్ వితరణ

ముసునూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): స్టడీ మెటీరియల్‌ను పదవ తరగతి విద్యార్థులు పూర్తిస్థాయి అభ్యాసనం చేస్తే మంచి ఫలితాలను సాధించవచ్చని యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.పద్మకిషోర్, జి.రాంబాబులు అన్నారు. సోమవారం గోపవరం, కాట్రేనిపాడు జడ్పీ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. గోపవరం పాఠశాలకు సహా అధ్యక్షురాలు జి.సత్యప్రియ, కాట్రేనిపాడు పాఠశాలకు గౌరవ అధ్యక్షులు సీహెచ్ జాకోబ్‌రాజు తమ సొంత నగదుతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు.

దాతల సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి

మండవల్లి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అభ్యున్నతికి దాతలు అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు అన్నారు. సోమవారం యూటీఎఫ్ మండవల్లి మండల శాఖ తరఫున అయ్యవారి రుద్రవరం దళితవాడ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తున్న పిచ్చోడు మాస్టర్, జడ్పీహైస్కూల్ పెరికేగూడెం నందు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న డీవీ సుబ్రహ్మణ్యం ఆర్థిక సహాయంతో పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. లోకుమూడి జడ్పీ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న 28 మంది విద్యార్థులకు యూటీఎఫ్ ముద్రించిన మోడల్ టెస్ట్ పేపర్స్ అందించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	149, 158, 169
చికెన్ విత్ స్కిన్	284
చికెన్ స్కిన్‌లెస్	294

నెక్ కోడి గుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.475



నూజివీడులో పీఏసీఎస్ ఉద్యోగుల ధర్నా



చాట్రాయి కేడీసీసీ బ్యాంకు ఎదుట ధర్నా



ముదినేపల్లి సహకార బ్యాంకు వద్ద..



కలిదిండి కేడీసీసీ బ్యాంక్ ఎదుట నిరసన

పీఏసీఎస్ ఉద్యోగుల ఆందోళన

నూజివీడు టౌన్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పీఏసీఎస్ జేఏసీ ఆధ్వర్యంలో నూజివీడు కేడీసీసీ బ్యాంక్ వద్ద సహకార సంఘాల ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు మాట్లాడుతూ ఉద్యోగులకు వేతన సవరణను అమలు పరచాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని, గ్రాట్యుటీపై సీలింగ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 2019లో చేపట్టిన నియామకాలను చట్టబద్ధత కల్పించాలన్నారు. అదేవిధంగా పీఏసీఎస్‌లకు తక్షణం ఎన్నికలు నిర్వ హించి పాలక వర్గాలను నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అక్కినేని అంజనేయ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌతమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయి: తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని 7 పీఏసీఎస్‌ల ఉద్యోగులు సోమవారం చాట్రాయి కేడీసీసీ బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించారు. జీవో నంబరు 36 అమలు చేసి వేతన సవరణలు చేసి, అప్పటి వరకు మధ్యంతర భృతి ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల వలే రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని, రూ. 5 లక్షల ఆరోగ్య బీమా అమలు చెయ్యాలని, రైతులకు రుణాలు కేడీసీసీ నుంచి కాక పీఏసీఎస్‌ల నుంచి ఇవ్వాలని, పీఏసీఎస్‌లు చెల్లించిన షేర్ ధనంపై డివిడెంట్ 6 శాతం చెల్లించి, డివిడెంట్ బకాయిలు విడుదల చెయ్యాలని నినాదాలు చేశారు. కేడీసీసీ బ్యాంకు మేనేజర్ జె. శ్రీనివాసరావు, బ్యాంకు ఉద్యోగులు ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి పాకాల వాసు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఉమ్మడి సీతారాములు ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో అన్ని పీఏసీఎస్‌ల సీఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

ముసునూరు: జీవో నంబరు 36ను అమలు చేసి, 2019 నుంచి 2025 వరకు పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ చేసి, అప్పటి వరకు మధ్యంతర భృతి ఇవ్వాలని మండల సహకార సంఘం యూనియన్ నాయకులు పసుపులేటి దుర్గారావు, కొండపల్లి ప్రసాద్, వీరమాచనేని ప్రసాద్, పలగాని వెంకటేశ్వరరావు, దాసిరెడ్డి లక్ష్మణరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యవ సాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక జేఏసీ పిలుపుమేరకు సోమవారం ముసు నూరు కేడీసీసీ బ్యాంక్ ఎదుట సహకార సంఘాల ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. అనంతరం బ్యాంక్ చీఫ్ మేనేజర్ రంగ ప్రసాద్‌కు వినతి పత్రం ఇచ్చారు. మేనేజర్‌తోపాటు సూపర్‌వైజర్లు రామారావు, ఏసు సంఘీభావం తెలియజేశారు. మండలంలోని ఏడు సొసైటీల ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: ఆగిరిపల్లి వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగులు కేడీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. డిమాండ్లు నెరవేర్చాలని నినా దాలు చేశారు. ఉద్యోగి సర్వీసులో మరణిస్తే ఆ కుటుంబం ఆధారం లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఆగిరిపల్లి సహకర కేంద్ర బ్యాంకు పరిధిలో అన్ని సహకార సంఘాల్లోని ఉద్యోగులు ధర్నాలో పాల్గొన్నారు.

ముదినేపల్లి: తమ దీర్ఘకాలిక డిమాండ్ల పరిష్కారం కోసం ఏపీ పీఏసీఎస్ ఉద్యోగుల అసోసియేషన్ జేఏసీ పిలుపు మేరకు డీసీసీబీ ముదినేపల్లి బ్రాంచ్ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగులు సోమవారం బ్రాంచి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు పళ్ళెం శ్రీనివాసరావు, బ్రాంచ్ అధ్యక్షుడు మనోహరరెడ్డి, నాయకులు అల్లాడ దుర్గారావు, పాలంకి శ్రీనివాసరావు, లంక ప్రసాద్, నాయకత్వంలో బ్రాంచి పరిధిలోని 13 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సీఈవోలు, ఉద్యోగులు, ముదినేపల్లి బ్రాంచ్ కార్యాలయం ఎదుట తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. గుడివాడ డివిజినల్ క్రెడిట్ ప్రాసెసింగ్ సెంటర్ మేనేజర్ పేర్ని సురేష్‌బాబు, బ్రాంచి సిబ్బంది పీఏసీఎస్ ఉద్యోగుల ఆందోళనకు మద్దతు ప్రకటించారు.

కలిదిండి: జీఓ నెంబర్ 36ను అమలు పరిచి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలిదిండి కేడీసీసీ బ్రాంచ్ ఎదుట సహకార సంఘాల ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.



గంగానమ్మకు మంత్రి సారథి పూజలు

నూజివీడు టౌన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రావిచర్ల గంగానమ్మ ఉత్సవాల్లో మంత్రి పార్థసారథి పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. మంత్రిని నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షులు యనమదల శ్రీనివాస్ తదితరులు సత్కరించారు.

డబ్బులిస్తారా ?

(5వ పేజీ తరువాయి)

హెచ్ఎం పద్మజను ఆ వ్యక్తి బెదిరించి ఫోన్ పేకు డబ్బులు వేయించుకున్నాడు. ఇదే నేపథ్యంలో సోమవారం ఏలూరు, పెదపాడు, జీలుగుమిల్లి, తదితర ఎంఈవోలకు ఫోన్ చేసి మండలంలోని ప్రధానో పాధ్యాయుల ఫోన్ నంబర్లను అడగడంతో పాటు, పలువురు హెచ్ఎంలకు ఫోన్ చేసి మధ్యాహ్న భోజన పథకంలో అవకతవకలంటూ డబ్బులకు డిమాండ్ చేశాడు. ఫోన్ చేసిన వ్యక్తి సంభాషణలను అనుమా నించిన పెదపాడు ఎంఈవో-2 ఎస్.నరసింహమూర్తి దీటుగానే బదులివ్వడంతో ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. ఆ వెంటనే విజయవాడలోని స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి శ్రీనివాసన్‌కు పెదపాడు ఎంఈవో ఫోన్‌చేసి అపరిచిత వ్యక్తి గురించి వివరాలు చెప్పడంతో తమ కార్యాలయంలో ఆ పేరుగల వ్యక్తిగాని, అధికారి గాని లేరని తేల్చి చెప్పడంతో వెంటనే మండలంలోని హెచ్ఎంల వాట్సాప్ గ్రూపులో ఫేక్ ఆఫీసర్ సమాచా రాన్ని పోస్టు చేశారు. ఎవరూ డబ్బులివ్వవద్దని హెచ్చరించారు.

మహర్దశ

(5వ పేజీ తరువాయి)

అప్‌గ్రేడేషన్ అయ్యాయి. ఆ తర్వాత ఏలూరు నియోజకవర్గం నిలిచింది. చింతలపూడి నియోజకవర్గంలో మొత్తం 38 మిని అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేశారు. జంగారెడ్డిగూడెం, కామ వరపుకోటలో కలిపి 11, చింతలపూడి, లింగపాలెంలో 27 అప్‌గ్రేడేషన్ చేశారు. ఏలూరు నియోజకవర్గంలో ఆరు కేంద్రా లను అప్‌గ్రేడ్ చేశారు. చొదిమెళ్ల, సత్రం పాడు, శనివారపుపేటశివారు గవవరంలో, పోణంగి రోడ్డులోని వైఎస్ఆర్ కాలనీ వివిధ చోట్ల మూడు కేంద్రాలను అప్‌గ్రేడ్ చేశారు. ఇంకా ఈ నియోజకవర్గంలో సుందరయ్యకాలనీ, శ్రీరామ్‌నగర్, సుంకరివారితోట కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

22ఏ భూముల.. కథ తేలేనా!

(5వ పేజీ తరువాయి)

తిరుగుతుండడంతో ప్రజాప్రతినిధులు చొరవ తీసుకున్నారు. ప్రజలు అనుభవిస్తున్న భూముల్లో డీసీసీబీ, ఇతర శాఖలు జప్తు చేసినవి ఉండటం చర్చనీయాంశమైంది.

ఒక్కరోజులో పరిష్కారం సాధ్యం కాదు

22ఏ భూముల పరిష్కారం ఒక్కరోజు గ్రీవెన్స్ నిర్వహణతో రాదని అధికారులు ఒక్క నిర్ణయం వచ్చినట్టు సమాచారం. ప్రైవేట్ భూములను కబ్జా చేసిన వారు ఈ గ్రీవెన్స్‌కు ఎంత మంది వస్తారో? అంచనాకు రాలేకపోతున్నారు. మరోవైపు దీనికి పరిష్కారం మార్గం ఏ విధంగా ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ దరఖాస్తుల పరిష్కారానికి యంత్రాంగం ఒక అడుగు ముందుకేయడంతో 22ఏ నిషేధిత భూముల్లో చేర్చడంతో వాస్తవంగా ఇబ్బంది పడుతున్న వారికి కొంత ఊరట లభిస్తుందని భావిస్తున్నారు.

సహకార వ్యవస్థతోనే అంతరాలు లేని సమాజం



సహకార సదస్సులో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ వినూత్న

నూజివీడు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సహకార వ్యవస్థ వల్లే అంతరాలు లేని మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ది విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నూజివీడులో జరిగిన సహకార సదస్సులో వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025ను పురస్కరించుకుని విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సోమవారం నూజివీడులో విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ చెన్నం కోటేశ్వర రావు అధ్యక్షతన సహకార సద స్సు నిర్వహించారు. సదస్సులో నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ దేశంలో 30 కోట్లు మందిపైగా ప్రజలు సహకార రంగ ఫలాలను అందుకుం టున్నా రన్నారు. విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఒకరి కోసం అంద రూ అందరి కోసం ప్రతి ఒక్కరూ అనేది సహకార సూత్రానికి నిజమైన నిర్వచనం అని, ప్రజాస్వామ్య విధానంతో సహకార సంస్థలు ముందుకు పోతున్నా యన్నారు. విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నూజివీడు పట్టణంలో పలు పాఠశాలలు, కళాశాలలో సహకార రంగంపై జరిగిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు సబ్ కలెక్టర్ వినూత్న చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సదస్సులో ముఖ్య అతిథులుగా నూజివీడు డివిజన్ కోపరేటివ్ రిజిస్ట్రార్ ఎం. రవికుమార్, కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ జీఎం రంగబాబు, కేడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కొమ్మన నాగేశ్వరరావు, కృష్ణా జిల్లా మిల్క్ యూనియన్ డైరెక్టర్ ఎస్. జ్యోతి పాల్గొని ప్రసంగించారు.



విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలను అందజేస్తున్న మానవత సంస్థ సభ్యులు

ప్రణాళికాబద్ధంగా చదవాలి

కైకలూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే లక్ష్యాలను సాధించవచ్చని మానవత సేవా సంస్థ అధ్యక్షుడు గుర్రం శ్యాంకుమార్ అన్నారు. సోమవారం భుజబలపట్నం జడ్పీ హైస్కూల్లో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ ఉమ్మడి కృష్ణాజిల్లా కెరీర్ గైడెన్స్ చైర్మన్ ప్రొఫెసర్ సుధాబత్తుల విజయకుమార్ చదువు, వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాలపై వివరించారు. ఈ సందర్భంగా గతంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. మానవత చైర్మన్ కొండ్రెడ్డి చిట్టెమ్మ, కార్యదర్శి బోయిన సత్యప్రభావతి, కోశాధికారి టి మోహన్, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ప్రాథమిక తరగతులకూ ప్రత్యేక కార్యాచరణ ఖరారు!

ఏలూరు అర్బన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కనీస అభ్యసనా సామర్థ్యాలు కూడా లేని ప్రాథమిక తరగతుల బాలబాలికలకు అదనపు తర్ఫీదునిచ్చి వారు ఆరో తరగతిలోకి ప్రవేశించే నాటికి లాంగ్వేజి సబ్జెక్టులు, సైన్సు, గణితంలో అభ్యసనా సామర్థ్యాలను సాధించే లక్ష్యంతో అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లల్లో డిసెంబరు 8 నుంచి వచ్చే ఏడాది మార్చి 24 వరకు అమలయ్యేలా 75 రోజల కార్యాచరణ ప్రణాళికను విద్యాశాఖ సోమవారం ప్రకటించింది. దూబచర్ల డైట్ కేంద్రం విద్యార్థులతో అన్ని ప్రైమరీ స్కూళ్లలో 1 నుంచి 5 తరగతి వరకు చదువుతున్న బాలబాలికల అభ్యసనా సామర్థ్యాలను తెలుసుకునేందుకు ఎఫ్ ఎల్ఎన్ (ఫండమెంటల్ లెర్నింగ్ అండ్ న్యూమరసీ)పేరిట నిర్వహిస్తోంది. జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 45,635 మంది బాలబాలికలు చదువుతున్నారు. ఇప్పటివరకు పూర్తయిన 97 శాతం సర్వే వివరాల ప్రకారం జిల్లాలోని 1549 ప్రాథమిక పాఠశాల ల్లో 50 శాతం మందికిపైగా పిల్లలకు కనీసం అక్షరాలు సైతం గుర్తించే సామర్థ్యాలు లేవని తేల్చారు. పూర్తి సర్వే వివరా లను విద్యాశాఖ రాష్ట్ర కార్యాలయానికే పంపాలన్న నిబంధన వల్ల సమాచారం కొంతే బహిర్గతమైంది. ఈ సర్వే నివేదిక ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాలను మదించి, లోటుపాట్లను అధిగమించేందుకు 75 రోజుల కార్యాచరణను అన్ని పాఠశాలల్లో అమలుచేస్తారు. ఉదయం రెగ్యులర్ తరగతులు, మధ్యాహ్నం నుంచి ఎఫ్ఎల్ఎన్ కార్యాచరణ ప్రణాళికను అమలుచేస్తారు. ఆ ప్రకారం తరగతులవారీగా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలకనుగుణంగా స్ట్రీమ్, మౌంటెయిన్, స్కై లెర్నర్లుగా విభజించి కార్యాచరణను అమలుచేస్తారు. ఉదయం పూట రెగ్యులర్ తరగతులు నిర్వహించి, మధ్యాహ్నం నుంచి ఎఫ్ఎల్ఎన్ కార్యాచరణ ప్రణాళికను అమలుచేస్తారు.

క్రమబద్ధకం..!

(5వ పేజీ తరువాయి)

యజమానులను అనుభవం లేని బిల్డింగ్ ప్లాన్‌లు ఇచ్చే ఇంజనీర్లు కొంత మోసం చేశారు. రూ.లక్షల్లో ఫైన్‌లు వేస్తామని చెబుతూనే వారిని కాపాడినట్లు నటించి లక్షల రూపాయలు కాజేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. లక్షలు పోగొట్టుకున్నా భవన యజమానులపై నేటికీ కోర్టులో కేసులు మామూలే. భవన యజమానుల వద్ద ఎంతో కొంత నగదు తీసుకున్న తర్వాత ఆ అధికారులు ఉన్నంత కాలం ఎలాంటి ఇబ్బందులు రాలేదు. వారు బదిలీపై వేరే చోటికి వెళితే.. కొత్తగా వచ్చిన అధికారులతో భవన యజమానులకు మళ్లీ షరా 'మామూలే'!.

ఇప్పటికైనా ప్రజలు నిబంధనలు మీరి ఇళ్ళు భవనాలు నిర్మించిన వారంతా గడువులోగా బీపీఎస్‌కు దరఖాస్తు చేసుకును క్రమబద్ధీకరిం చుకోవడం మేలు. లేకుంటే అధికారులు మారి నప్పుడల్లా ఇబ్బందులు తప్పవు. ఒకవేళ దర ఖాస్తు చేయని భవనాలను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కూల్చి వేసే ప్రమాదం వుంది.

మామిడికి స్వస్తి

పామాయిల్, మొక్కజొన్నకు మొగ్గు





నరికి రహదారి పక్కన పడేసిన మామిడి చెట్లు

చాట్రాయి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మామిడి పంటకు ప్రసిద్ధి చెందిన చాట్రాయి మండలంలో వరుస నష్టాలు తట్టుకోలేక రైతులు మామిడి తోటలు నరికేస్తున్నారు. 15 ఏళ్ళ క్రితం వరకు ఇక్కడి నుంచి విజయవాడ తరువాత భారీ స్థాయిలో ఢిల్లీ, ముంబాయి, అహ్మదాబాద్, ఇండోర్, చెన్నై తదితర నగరాలకు మామిడి ఎగుమతులు జరిగేవి. గతంలో మండలంలో సుమారు 20 వేల ఎకరాలలో మామిడి తోటలు విస్తరించి ఉండేవి. ఇప్పుడు 5 వేల ఎకరాలకు తగ్గాయి. మామిడికి ఆదాయం తగ్గిపోవటం, పామాయిల్, మొక్కజొన్న సాగులో మంచి లాభాలు వస్తుండటంతో మామిడి తోటలు నరికి పామాయిల్, మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఒకప్పుడు ఈ ప్రాంత రైతులకు మామిడి పంట కాసుల వర్షం కురిపించింది. తరువాత రైతులు అధిక దిగుబడులు ఆశించి పురుగు మందులు, రసాయనిక ఎరువులు విచక్షణారహితంగా వినియోగించటంతో తెగుళ్లతో నాణ్యత దెబ్బతింది. దీనికి తోడు ఢిల్లీ శేట్‌ల మార్కెట్ మాయాజాలంతో ధరల పతనం, కోత కూలీ, రవాణా ఖర్చులు పెరిగి రైతులు నష్ట పోయారు. దీంతో మామిడి తోటలు నరకక తప్పని పరిస్థితి.

'బీసీలకు జగన్ క్షమాపణ చెప్పాలి'

కైకలూరు, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుబోయిన శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బీసీ వర్గానికి చెందిన ఆర్. కృష్ణయ్య యాదవ్, ఐపీఎస్ అధికా రి గోపినాథ్ జెట్టి పై జగన్మోహన్‌రెడ్డి వాడు వీడు అంటూ కనీస మర్యాద లేకుండా మాట్లాడడాన్ని తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామన్నారు. జగన్ బహిరంగ క్షమాపణ చెప్పకుంటే పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

ముసునూరు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపడుతున్న వంద రోజుల ప్రణాళికతో విద్యార్థులు చదువుకుని, పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని మండల విద్యాశాఖ అధికారి టీవీఎస్ సుబ్బారావు అన్నారు. సోమవారం చెక్కపల్లి జడ్పీ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు అందుతున్న విద్యా బోధనపై ఆరాతీసి, పలు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు ఒక ప్రణాళికతో శ్రద్ధగా చదువుకుని, మంచి మార్కులను సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు. ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం మురారి శివనాగమణి, స్టాఫ్ సెక్రటరీ పద్మకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవో అధ్యక్షుడిగా కొండలు

మండవల్లి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండవల్లి మండలం ఏపీఎన్జీవోస్ తాలుకా అధ్యక్షుడిగా ముదినేని కొండలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండవల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎన్నికలు నిర్వహించారు. సంఘ అధ్యక్షులుగా నారగాని పద్మా, కార్యదర్శిగా ఎంవీ సుబ్బారావు ఎన్నికయ్యారు. జిల్లా యూనిట్‌కు చెందిన మేరుగు ఫణికుమార్ ఎన్నికల అధికారిగా, సహాయ అధికారిగా పి. సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు లీలావతి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

స్వెట్టర్ల వితరణ

చాట్రాయి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి) చాట్రాయి కేథలిక్ సిస్టర్స్ ఆఫ్ సెయింట్ ఆన్స్‌లోని వృద్ధులు, దివ్యాంగులకు రూ. 5 వేలు విలువైన స్వెట్టర్లను సోమవారం జనసేన నాయకుడు సవరం రామారావు బహూక రించారు. సిస్టర్ సెవిరీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



చీరల పంపిణీ

చాట్రాయి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): స్థానిక వస్త్ర వ్యాపారి వీసం నరసింహారావు కుమారుడు బుల్లిబాబు జన్మదినోత్సవం సందర్భంగా చిన్నంపేటలో 15 మంది, చాట్రాయిలో 20 మంది వృద్ధులు, వితంతువులకు సోమవారం చీరలు పంపిణీ చేశారు. పేదలకు తమ వంతు సాయం చేస్తున్నట్లు దాత బుల్లిబాబు చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము ఆనందం, ఎస్టీఏ పాస్టర్ రమేష్ పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

చాట్రాయి, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని కృష్ణారావుపాలెంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై సోమవారం సిబ్బందితో దాడిచేసి ఐదుగురు పేకాటరాయుళ్ళను అదుపులోకి తీసుకొని, రూ 3,570 నగదు, 5 బైక్‌లు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై డి. రామకృష్ణ తెలిపారు. గ్రామాల్లో జరిగే జూద క్రీడల గురించి ప్రజలు పోలీసులకు సమాచారం ఇచ్చి సహకరించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్సై అన్నారు.

రౌడీషీటర్ల బైండోవర్

ముదినేపల్లి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ముదినేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పది మంది రౌడీషీటర్లకు పోలీసులు సోమవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా, సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్ఐ వీరభద్రరావు రౌడీషీటర్లకు సూచించారు. అనంతరం వారిని ముదినేపల్లి నుంచి నడిపించుకుంటూ మండల తహసీల్దార్ కార్యాలయానికి తీసుకెళ్ళి తహసిల్దార్ లతీఫ్ పాషా ముందు బైండోవర్ చేశారు.